# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 10, మార్చి 2024 | 16 పేజీలు




## మహిళలు విభిన్న రంగాల్లో రాణించాలి

### -కలెక్టర్ సిక్తాపట్నాయక్



16 పేజీలో

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** మహిళలు విభిన్న రంగాల్లో రాణించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. వరంగల్ ఎన్ఐటీలో ఎన్ఐటీ ఎన్.ఎఫ్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు నేడు అనేక రంగాల్లో ఉన్నతంగా




- హస్తంలోకి వలుసల జోరు
- కారుదిగి హస్తం తీర్థం పుచ్చుకుంటున్న గులాబి లీడర్లు
- పరకాల, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఖాళీ అవుతున్న కారు పార్టీ
- గులాభి అధినేత కేసిఆర్‌కు షాక్‌ల మీద షాకులు

## వరంగల్‌లో 'బీఆర్ఎస్‌కు' బీటలు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** ఒడలు బండ్లు...బండ్లు ఒడలు.. అయి తాయన్న నానుడి సామెత గుర్తుకొస్తుంది. ఒకప్పుడు ఉద్యమ పార్టీగా ఉన్న గాలాభిపార్టీకి మాజీ సీఎం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు అండదండగా ఉంటూ ఎన్నో తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాలకు నిలయంగా ఉన్న పోరుగల్లు అయిన ఓరుగల్లులో గులాభి పార్టీ ఎదురులేని శక్తిగా ఎదిగిందన్న విషయం విధితమే. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన హస్తం పార్టీవైపు మూడు నెలలు గడువక ముందుకే వలుసలు జోరందుకున్నాయి. చారిత్రాత్మక రాజకీయ చైతన్యం కలిగిన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా నుండి బిఆర్ఎస్ పార్టీ బడానేతలు మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఓరుగల్లు నగర మేయర్‌తో సహా జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, గులాభిని వీడి హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోవడం గులాభి అధినేత కేసిఆర్‌కు మింగుడు పడటం లేదు. ముఖ్యంగా వరంగల్, హన్మకొండ జిల్లాలలోని వర్ధన్నపేట, పరకాల, వరంగల్ తూర్పు, పశ్చిమ, నియోజకవర్గాల నుండి గత వారం రోజులుగా గాంధీ భవన్ వేదికగా బిఆర్ఎస్ ముఖ్యనేతలందరు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. ప్రధానంగా పరకాల నియోజక వర్గం గులాభి పార్టీకి కంచుకోటలా ఉండేది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభిష్టం నిర్ణయాలు ఆరు గ్యారంటీల అమలు నిరుద్యోగులకు తీపి కబురు, రైతులకు భరోసా అన్ని వర్గాల ప్రజలను న్యాయం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ఆకర్షితులై గులాభి పార్టీని వీడి కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్నారు. అందులో భాగంగానే శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాలకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నేతలతో పాటు పరకాల మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవలనే నగర మేయర్ గుండు సుధారాణి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన విషయం విధితమే. వరంగల్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు వరంగల్ తూర్పు నియోజకవర్గ ముఖ్య నేతలందరు మంత్రి కొండా సురేఖ, మురళీధర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే

వివరాలు 2లో..





16 పేజీ

## కాంగ్రెస్‌లోనికి 'మార్నేని.... దంపతులు

- ఆహ్వానించిన ఏఐసీసీ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి
- వర్ధన్నపేట నియోజకవర్గంలో గులాబీకి దెబ్బ

**వరంగల్, ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆయన సతీమణి ఐనవోలు ఎంపీపీ మధుమతి శనివారం ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్సీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెండ్ మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో మార్నేని దంపతులతో పాటు పలువురు డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ గూటికి చేరారు. కాగా, మార్నేని రవీందర్‌రావు మాజీ మంత్రి దయాకర్‌రావు ప్రధాన అనుచరుడు కావడంతో ఉమ్మడి జిల్లాలో ఈ చేరిక హాట్‌టాపిక్ మారింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాగారాజు, యశ్వసినిరెడ్డి తదితరులు

### -బీజేపీ సోషల్‌మీడియా నాయకుడి సమస్య పరిష్కారం



16పేజీలో

## ట్వీట్‌కు స్పందించిన కేంద్రమంత్రి

- చివరి నిమిషంలో నీట్‌కు ఆన్‌లైన్ అప్లికేషన్

-ధన్యవాదాలు తెలిపిన దండు శ్రీను



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్‌రెడ్డి బీజేపీ సోషల్ మీడియా నాయకుడి ట్వీట్‌కు సకాలంలో స్పందించడంతో ఓ విద్యార్థిని భవిష్యత్ ప్రశ్నార్థకం కాకుండా చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లాకు బీజేపీ సోషల్ మీడియా సెల్



## ఆశ్రమ హైస్కూళ్లల్లో సమస్యలపై.. పట్టింపేది

-ఉన్న గేట్లను కూలగొట్టి నిరూపయోగంగా కొత్తగేట్ల పనులు

-పనికిరాని పనులకు లక్షల నిధులు కొల్లగొట్టిన వైనం

-ఏజెన్సీ పాఠశాలల్లో మరుగుదొడ్ల రిపేర్లు లేవు

-బురదమయంగా పాఠశాల ఆవరణ

-సమస్యలను నిర్వాహకులకు చెప్పినా పట్టించుకోని అధికారులు

-సమస్యలతో సతమతం అవుతున్న గిరిజన విద్యార్థులు

**మేడారం, ప్రభాతవార్త :** ఏజెన్సీలోని ఆశ్రమ హై స్కూల్‌లో సమస్యలపై పట్టింపేదని పలు సంఘాలు ఐటిడిఏ అధికారులను...

2 లో..

# కనుమరుగైన చేతిపంపులు

### -కనిపించని చేదురు బావులు
### -బోర్‌లకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజలు

ప్రభాతవార్త-పరకాల-

ప్రస్తుత కాల మనుషులు కాలానికి అనుగుణంగా జనం కూడా మారుతూ వచ్చారు.అదేవిధంగా గత తరానికి ముందు ఉన్నటువంటి అన్ని తీపి గుర్తులు ఇప్పటికే కనుమరుగయ్యాయి.మిగిలిన కొద్దిపాటి తీపి గుర్తులు కూడా రాబోయే తరం వరకు కనుమరుగవడంలో ఆశ్చర్యం లేదు.మన తాతలు, తండ్రుల కాలంలో గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ చూసిన చేతి పంపులు పుష్కలంగా ఉండేవి.అదేవిధంగా అక్కడక్కడ చేదురు బావులు కూడా కనిపించేవి.కానీ ప్రస్తుత తరానికి వచ్చేసరికి చేదురు బావులతో పాటు చేతి పంపులు కూడా కనుమరుగయ్యాయి.గతంలో ఉన్న చేదురు బావులను ప్రజలు పూర్తిగా పూడ్చేశారు.అదేవిధంగా చేతి పంపులను ఊడదీసి బోరు మోటార్లను బిగించారు.మరికొన్ని ప్రాంతాలలో చేతి పంపులు పూర్తిగా వాడుకలో లేకపోవడంతో తుప్పుపట్టి శిథిలావస్థకు చేరుకున్నాయి.టెక్నాలజీ పెరిగిపోతుండటంతో దానికి తోడుగా ప్రజలు కూడా దినదినానికి అభివృద్ధి చెందుతూ మారుతూవచ్చారు.ప్రస్తుతకాలంలో చాలా వరకు ఇంటింటికి బోర్‌లను వేయించుకుంటున్నారు.దీంతో బయటి నుండి అప్పట్లోలాగా నీటిని మోసుకొని రావాల్సిన అవసరం లేకుండా పోయింది.ప్రస్తుతం ఎక్కడైనా ఏ ప్రాంతాలోనైనా చేదురు బావులు, చేతి పంపులు కనిపిస్తే



ఫోటోలకు ఫోజులు ఇస్తూ అలనాటి తీపి గుర్తులుగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారు.ఏది ఏమైనప్పటికీ ఆనాటి చేదురు బావులు,చేతి పంపులతో తెచ్చుకున్న నీరు తాగిన వారంతా ఆరోగ్యంగానే ఉండేవారు.ప్రస్తుతం బోరు నీటితో ఫిల్టర్ చేసుకొని నీరు తాగడం అలవాటు చేసుకున్న వారంతా చాలామంది రోగాల బారిన పడుతూనే ఉన్నారు.అందరూ ఆ మాటల్లో చెప్పుకోవడం తప్పా చేతల్లో ఆచరించే వారు కరువయ్యారని చెప్పుకోవాలి.

# ఓరుగల్లు బీఆర్ఎస్‌కు బీటలు

మొదటి పేజీ తరువాయి :

నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ముఖ్య నేతలు ఇటీవలనే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేత డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో సహా వర్ధన్నపేట నియోజకవర్గ అన్ని మండలాల ముఖ్య నేతలందరు సీఎం ముఖ్య సలహాదారులు వేంనరేందర్‌రెడ్డి సమక్షంలో శనివారం హస్తం పార్టీలో చేరారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మరికొంత మంది ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధపడుతున్నట్లుగా తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల వేల బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ కమలం పార్టీల వైపు చూస్తున్నటువంటి సందర్భంలో ఓరుగల్లు గులాబీ పార్టీలో గుబులు మొదలైంది. ఇటీవలనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మాజీ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సోదరుణి కుమారుడు అభినవ్‌భాస్కర్ కమలం పార్టీలో చేరారు. కాగా ఇటీవలనే ఓరుగల్లు పర్యటనకు విచ్చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జీ.కిషన్‌రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ ఎంపి ప్రొ.సీతారాంనాయక్‌ను కమలం పార్టీలోకి ఆహ్వానించగా నేడో రేపో ప్రొ.సీతారాంనాయక్ కమలం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఇలా అధికార కాంగ్రెస్ పార్టీలోకి, కమలం పార్టీలోకి వలసలు జోరందుకోవడంతో ఓరుగల్లు గులాబీ పార్టీ వాడిపోతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆశ్రమ హై స్కూల్‌ళ్ళ సమస్యలపై పట్టింపేది..?

మొదటి పేజీ తరువాయి :

ప్రశ్నిస్తున్నారు. ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు రిపేర్‌లలో ఉన్నాయి. బోర్లు పనిచేయడం లేదు. చేతిపంపులే దిక్కు అయ్యాయి. ప్రహరీ గోడలు కూడా శిథిలావస్థకు చేరాయి. విద్యార్థులకు చలి దుప్పట్లు లేవు. యూనిఫాంలు పాతవే ఇంకా కొనసాగిస్తున్నారు. ఈ సమస్యలను డీడీ దృష్టికి, ఏటిడబ్ల్యూవో దృష్టికి పలు దఫాలుగా తీసుకుని వెళ్ళారు. ఈ చెవితో విని ఆ చెవితో వదిలివేస్తున్నారని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాడ్వాయి, కొడిశెల, బయ్యక్కపేట , కాల్వపెల్లి, పోచాపురం, గురుకులాలన్ని అయితే పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. కొడిశెల హై స్కూల్ విద్యార్థుల సంఘం నాయకుడు సందర్శిస్తే శిథిలావస్థలో ప్రహరీ గోడ దర్శనమిస్తుంది. కాటాపురం హాస్టల్ పరిస్థితి కూడా అదేవిధంగా ఉందంటున్నారు.

**-ఐటిడిఏ నిధులు ... దుబార పనులు**

ఆశ్రమ పాఠశాలల్లో పనికిరాని పనులను చేపట్టారు. లక్షలాది రూపాయల పనులను దుబార చేస్తున్నారు. ఆశ్రమ హై స్కూల్‌లో ఉన్న గేట్లను తొలగించి కొత్త గేట్లను నిర్మించారు. ఒక్కొక్క పాఠశాలకు రెండు గదులు, రెండు గేట్లు, రెండువైపులా గోడలు, వీటన్నింటికి కలిపి రూ.12.5లక్షలు, మరొక ఇద్దరు సెక్యూరిటీ గార్డులు వీళ్ళకు నెల నెల జీతభత్యాలు ఇవ్వడం ఇలా ఐటిడిఏ పరిధిలోని 9 ఆశ్రమ స్కూల్‌లలో రూ.కోటిన్నర వరకు దుబార చేస్తున్నారు. ఇవి విజయవంతం అయితే మిగతా 23 పాఠశాలల్లో ప్రారంభిస్తారు. విద్యార్థులు బాగుపడే పనులు చేయడం మానేసి ఇలాంటి పనులైతే చేస్తారని ఆరోపణలు వస్తున్నాయి. ఎన్ఎస్‌యూఐ మాజీ రాష్ట్ర జనరల్ సెక్రటరి తడిక సుమన్ అన్నారు. ఏటూరునాగారం ఐటిడిఏ పరిధిలోని పాఠశాలలు అధ్వానంగా మారాయి. అదే భద్రాచలంలో అయితే ఐటిడిఏ పీవో అభివృద్ధి పనులు చేపట్టారు. మూడేండ్ల కాలంగా అభివృద్ధికి ప్రగతి బాటలు వేశారు.



**-నిర్లక్ష్యపు ఐటిడిఏ అధికారులపై వేటు పడనుందా ...?**

గిరిజనుల అభివృద్ధికి నిర్లక్ష్యంగా వ్యవహరించే అధి కారులపై వేటు పడనుందా అనే సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి. వారం క్రితం ఇంటె లిజెన్స్ అధికారులు సందర్శించి ఆరా తీసిన విషయం తెలిసిందే. నివేదిక పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. మరో వారంలో ఐటిడిఏ పనులు కుంటు పడుటకు కారణం అవుతున్న అధికారులపై చర్యలు చేపట్టనున్నట్లు తెలిసింది. దీంతో ఐటిడిఏలో పనిచేస్తున్న అధికారుల్లో గుబులు మొదలైంది. ఐటిడిఏ పరిధిలోని 13 మండలాల్లో ఆశ్రమ పాఠశాల దుస్థితి అధ్వానంగా మారిందనే విషయంపై విచారించిన ఇంటెలిజెన్స్ అధికారులు నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు సమాచారం. ఎవరిపై వేటు పడనుందోనని ఐటిడిఏ కార్యాలయంలో గుసగుసలు ఆడుతున్నట్లు తెలిసింది.

## స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలి

**చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త:** యువతలో క్రీడా పోటీలు స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొనేలా చేస్తుందని ఎంపిపి తాడూరి వెంకటరెడ్డి అన్నారు. ఎల్లగిరి, ఖైతాపురం, తూప్రాన్‌పేట గ్రామాల ఎంపిటిసి పరిధిలో కెప్టెటి ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను శనివారం ఆయన ప్రారంభించారు. క్రీడల్లో ప్రథమ బహుమతి కింద ఎంపిపి తాడూరి వెంకటరెడ్డి రూ.60 వేలు సమకూర్చగా, ద్వితీయ బహుమతి కింద రిక్కల భాస్కర్‌రెడ్డి రూ.30 వేల నగదును సమకూర్చారు. షీల్డ్ దాతగా సంగం గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఎండి.చంద్రశేఖర్‌రెడ్డి సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లగిరి మాజీ సర్పంచ రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, గుడ్డేటి యాదయ్య, క్రీడల నిర్వాహకులు ఎండి.ఇబ్రహీం, రిక్కల మహేందర్‌రెడ్డి, వెల్మ రామలింగారెడ్డి, బాలగోని నరసింహ, మన్నె ప్రవీణ్‌రెడ్డి, కందగట్ల జంగారెడ్డి, బక్కతట్ల శ్రీశైలం, యాదగిరి, క్రీడాకారులు, ఆయా గ్రామల ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా శివపార్వతుల కల్యాణం

*హాలియా, మార్చి 09, ప్రభాతవార్త:*



మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా అనుముల మండలంలోని పేరూరు గ్రామంలో శ్రీస్వయంభూ సోమేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని శనివారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. అర్చకులు గంగపురం రాకేష్‌శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణ నడుమ స్వామివారి కల్యాణ తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. భక్తులు శివ పార్వతులను దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకుని కానుకలను సమర్పించారు. శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజా, అర్చన, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, దేవాదాయ శాఖ ఈవో వెంకటనారాయణ, కమిటీ సభ్యులు చెన్నబోయిన శ్రీనయ్య, యడవెల్లి సునిత, జానపాటి వెంకన్న, కొండోజు సైదాచారి, అంగోతు పాండునాయక్ తదితరులు ఉన్నారు.

## మహాత్ముడికి చేనేతల వినతి

*చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త*



చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందుతున్నారని, సత్వరం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం గాంధీ పార్కులోని మహాత్మాగాంధీ విగ్రహానికి విన్నవించారు. ఈ సందర్భంగా చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల భిక్షపతి మాట్లాడుతూ చేనేత కార్మికుల గత పథకాలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని, లేని పక్షంలో ఈ నెల 11న టెస్కో ఆఫీసు ముందు చేనేత కార్మికులతో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం నర్సింహ, వనం ధనుంజయ్య, గోశిక స్వామి, సుంకి రవి, గంజి మురళీధర్, పున్న వెంకటేశం, కాటబత్తిని భీమయ్య, బత్తుల చంద్రయ్య, దోర్నాల సత్తిబాబు, చక్రపాణి, వైకుంఠం, పురుషోత్తం, ధనుంజయ్య తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభం

*చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త*



వేసవిలో ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డు వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నాంపల్లి రాజయ్య-సావిత్రమ్మల జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు దాచేపల్లి ప్రకాష్‌గుప్తా, కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, తిరందాసు జగన్, మొగుదాల రమేష్‌గౌడ్, బొబ్బిళ్ళ మురళి, కాంసెట్టి భాస్కర్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీనివాసచారి, చిలువేరు మంగయ్య తదితరులున్నారు.

# రామప్పలో దొంగల హల్‌చల్



**వెంకటాపూర్, మార్చి 9, ప్రభాతవార్త :**

యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జాతరలో పలు దొంగతనాలు జరిగాయి. పరకాల మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రామప్ప వద్ద పార్కింగ్ చేసిన బైక్ వెనుక వీల్‌ను ఎత్తుకెళ్లారు. పాలంపేట గ్రామంలో అదేరోజు కోల శ్రీనివాస్ అనే వ్యక్తి బండిని దొంగలు ఎత్తుకెళ్లారు. అలాగే శివరాత్రి సందర్భంగా రామప్ప దేవాలయం లో ఒక పాపకు చెందిన 9.3 గ్రా. బంగారం గొలుసు దొంగలు దొంగిలించారు.

# బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు ఔదార్యం

## దీర్ఘకాల రోగులకు రూ. 30 వేలు ఆర్థిక సహాయం

## కృతజ్ఞతలు తెలియజేసిన యువకులు, తల్లిదండ్రులు

**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని జాకారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు దీర్ఘకాల వ్యాధితో బాధపడుతుండగా, ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారికి మందుల కోసం రూ. 30 వేలు అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ అబ్బాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఆరెల్లి రవి తన ఇద్దరు కుమారులు గత కొన్నేళ్లుగా నరాలకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుండేవాడని, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వారికి చికిత్స, మందుల కోసం ప్రతి నెల డబ్బులు అందేవని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు జరిగినప్పటి నుండి వారికి ఆర్థిక ఇబ్బందులు వచ్చి పడ్డాయి. గత మూడు నెలలుగా వారికి డబ్బులు రాకపోవడంతో ఇబ్బందికి గురయ్యారు. స్థానిక నాయకుల ద్వారా ఆయనకు సమాచారం అందడంతో వెంటనే స్పందించి గ్రామానికి చేరుకొని వారిని పరామర్శించి యువకులకు మందుల కోసం



ముప్ఫయి వేల రూపాయలు అందజేసి లక్ష్మణ్ బాబు తన ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న యువకులు, వారి తల్లిదండ్రులు లక్ష్మణ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, గ్రామస్థులు తెలిపారు.

# ఆలీంపూర్‌లో ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్‌వైరు చోరీ

**బచ్చన్నపేట, మార్చి9 ప్రభాతవార్త :**

ట్రాన్స్‌ఫార్మర్లను పగులకొట్టి అందులోని కాపర్‌వైర్‌ను చోరీచేసిన సంఘటన బచ్చన్నపేట మండలంలో జరిగింది. సంఘటకు సంబంధించి రైతులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.. బచ్చన్నపేట మండలంలోని ఆలీంపూర్ పరిధిలో రెండు, బచ్చన్నపేట శివారు పరిధిలో ఒక ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్‌వైరు చోరికిగురైంది. ఆలీంపూర్‌లో ఎలికట్టె క్రిష్ణ, రాజు, రవి, బచ్చన్నపేట పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్ కింద ఎలికట్టె నర్సింహులు, పాతూరి ఎల్లారెడ్డిలకు చెందిన 25కెవి ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులోని కాపర్‌వైరును గుర్తుతెలియని దొంగలు అహపరించుకపోయారు. అసలే ఎండలు కొడుతున్న తరుణంలో పంటలకు నీళ్ల అందించడం కష్టంగా మారుతుందని, ఈ సమయంలో గుర్తుతెలియని దొంగలు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసంచేసి కాపర్‌వైరు అపహరించడంతో తీవ్రంగా నష్టపోయామని బాధిత రైతులు వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు కోరారు. వరుసగా రెండునెలలుగా మండలంలో గుర్తుతెలియని దొంగలు ఇలా వరుస చోరీలకు పాల్పడడంపట్ల రైతులు బెంబేలెత్తిపోతున్నారు. పోలీసుల నిఘా వైఫల్యం వల్లనే వరుస దొంగతనాలు జరుగుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

## నాలుగు తులాల బంగారం అపహారణ

**మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని హౌజింగ్‌బోర్డుకాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగు చూసింది.ఒన్‌టౌన్ సిఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం..హౌసింగ్‌బోర్డుకాలనీకి చెందిన కసిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈనెల 7న కుటుంబంతో సహా తిరుపతికి వెళ్లారు. దైవ దర్శనం అనంతరం శనివారం ఉదయం ఇంటికి వచ్చే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లో బీరువా తెరిచిన దొంగలు అందులో దాచి ఉంచిన 4 తులాల బంగారం నగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నల్లగొండ నుండి క్లూస్‌టీమ్, డాగ్‌స్కాడ్ బృందం సభ్యులు అదారాలు సేకరించగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.





# ప్రతిభను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడాయి

## చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడుతాయని నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ అర్గనైజర్ హమీద్‌షేక్ పట్టణస్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్యాల్లిగ్రఫీ పోటీలు నిర్వహించారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, శ్రీపతి శ్రీనివాస్, సోమేష్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## అక్రమంగా నిల్వచేసిన పీడీఎస్ బియ్యం పట్టివేత

**దేవరుప్పుల, మార్చి9 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలం ధరావత్ తండాలో రాజేష్ అనే వ్యక్తి ఇంట్లో పీడీఎస్ బియ్యం నిల్వచేసినట్లు సమాచారంతో శనివారం పోలీసులు తనిఖీలు చేయగా అక్రమంగా 60బస్తాల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు మండల ఎస్ఐ చెన్నకేశవులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో దేవరుప్పుల సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ పక్షోత్సవాలను విజయవంతం చేయాలి

## -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

**మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త**



ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మార్చి 9 నుండి 23 వరకు పోషణ పక్షోత్స వాలు నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ సిడిపిఓ అర్.మమత శనివారం తెలిపారు. పోషణ పక్షోత్సవ వేడుకలను 3 విభాగాలుగా నిర్వహించాలన్నారు. 1)పోషణ్ భీ,పడాయిబీ(పిబిపిబి), 2) గిరిజ సాంప్రదాయ, ప్రాంతీయ అహార పద్ధతులు, పోషకాహారం, 3) గర్భిణీల అరోగ్యం, శిశు, చిన్న పిల్లల అహార(ఐవైసిఎఫ్)లపై కార్యక్రమాలు చేపట్టాలన్నారు. షెడ్యూల్ ప్రకారం పోషకాహార సూచికలను మెరుగుపర్చడం కోసం ప్రాజెక్ట్ పరిధిలో 'పోషకాహార కేంద్రీకృత' అవగాహనను తీసుకొచ్చి జనచైతన్యం కలిగించాలని, ఎప్పటిలాగే పోషణ్ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అమె వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల రేవతి,మాధవి, నజీమాబేగం, పద్మ, రాధిక, లీలకుమారి, కవితలున్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాలాభివృద్ధి

**మిర్యాలగూడ,మార్చి 9 ప్రభాతవార్త**



కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే గ్రామాలాభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ గ్రామశాఖ నాయకులు తిప్పన రామిరెడ్డి, మంద సైదులు, రవీందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సహకారంతో ఎన్అర్ఈజిఎస్ 5లక్షల నిధులు మంజూరు చేసిన సిసి రోడ్డు పనులను గజ్జల నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, ఇంద్రపల్లి గుర్వయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి కాంగ్రెస్ సరిపడా నిధులు విడుదల చేస్తుందని, అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్వారెడ్డి, తిప్పన శివయ్య, సతీష్, కూరాకుల నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది జనార్ధన్‌రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేయూత

**వలిగొండ ప్రభాతవార్త:**

మండలంలోని మొగిళిపాక గ్రామానికి చెందిన వట్టిపల్లి యాదయ్య గౌడ్ ఆదనారోగ్యంతో మృతి చెందగా అదే గ్రామానికి చెందిన మత్స్యగిరిగుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌కుమార్ రెడ్డి యాదయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

# పెట్టుబడి సాయం అందేదెప్పుడో.?

**రైతులకు ఎన్నికల కోడ్ భయం!!**

**రెండకరాల్లోపు రైతులకు అందిన నిధులు**

**మిగతా వారికి తప్పని నిరీక్షణ**

**అయోమయంలో అన్నదాతలు**



**దమ్మపేట, మార్చి 9 ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసే అన్నదాతలు రైతు బంధు డబ్బులకోసం రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఇప్పటి వరకూ కొందరికి మాత్రమే పెట్టుబడి సాయం అందడం మిగతా వారికి అందక పోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రైతుబంధు పెట్టుబడి సాయం ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం చేపట్టిన మార్పులలో భాగంగా కొందరికే పెట్టుబడి సాయం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. నెలలు గడుస్తున్నా రైతుబంధు సాయం అందక పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాగా మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులకు ఈ ఆందోళన మరింత ఎక్కువైంది. రైతుల ఖాతాల్లో జమ కావల్సిన నగదు విషయంలో ప్రభుత్వం రోజులు గడుపుతూ నేటికి జమ చేయక పోవడంతో రైతుభరోసా అందేనా అనే మీమాంసలో రైతులు కొట్టిమిట్టాడుతున్నారు. రైతు ఖాతాల్లో జమ ప్రక్రియ నత్తనడక సాగడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు(పంట పెట్టుబడి మద్దతు పథకం) అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ వలన ఆగడం జరిగింది. అయితే పెట్టుబడి సాయం ఎన్నికల రిజల్ట్ వచ్చిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని ఎదురు చూసిన రైతులకు ఎదురు చూపులే మిగిలాయి. నేటికి ఆ డబ్బులు జమ కాలేదు. అయితే ఈ రైతు భరోసా పథకంపై ఇప్పటి వరకూ ఎలాంటి విధి విధానాలను రూపొందించలేదు. దీని కారణంగా పాత పద్దతినే రైతులకు డబ్బు జమచేసే ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. మరో మూడు రోజుల్లో జమ, మరో నాలుగు రోజుల్లో జమ అనే ప్రకటనలు తప్ప రైతుల ఖాతాల్లో జమ చేసిన దాఖలాలు లేవు. మొదట్లో ఎకరం లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో తదనంతరం రెండు, మూడు ఎకరాల్లోపు సాగు చేస్తున్న రైతులకు మాత్రమే రైతుబంధు డబ్బులను జమ చేసినట్లు తెలుస్తోంది. అవికూడా అందరికి పడలేదని కొంత మంది చెబుతున్నారు. పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ రైతుబంధు సాయం కోసం ఎదురు చూస్తున్నారు. చాలా మంది రైతులు రైతుబంధు రూపంలో పంట సాయం వస్తుందనే నమ్మకంతో దళారుల వద్ద అప్పులు తీసుకువచ్చి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇప్పటికి రైతుబంధు అందక పోవడంతో తెచ్చిన అప్పులపై వడ్డీ పెరుగుతున్నాయని రైతులు చింతిస్తున్నారు. ఈ క్రమంలో ఆ రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. అయితే ప్రభుత్వం వెంటనే రైతులకు కూడా పంట సాయం ఖాతాలో జమ చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ సమయంలో ఆగిన పెట్టుబడి సాయం నేటి వరకూ అందక పోవడం మరలా మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నందున పంట పెట్టుబడి సాయం మరింత జాప్యం అయ్యేటట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టిమిట్టాడుతున్నారు. ప్రభుత్వం చొరవ చూపి మిగతా రైతులకు కూడా పంట పెట్టుబడి సాయం అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. కోడ్ కూయక ముందే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని పలువురు రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

కాటారం వార్త

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ..

**కాళేశ్వరం(మహదేవపూర్), మార్చి 9, ప్రభాతవార్త**



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని 102మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తామని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు గ్రామాల నుంచి లబ్దిదారులను తీసుకురావాలని, కార్యక్రమంలో తాసీల్దారు, జడ్పీటీసీ, ఎంపిటీసీలు పాల్గొనాలని ఎంపిపి తెలిపారు.

## ఘనంగా లింగోద్భవ పూజ వేడుకలు..



**కాళేశ్వరం, మార్చి 9, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం రాత్రి 12గంటలకు లంగోద్భవ పూజాకార్యక్రమాలు అర్చకులు వేదపండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం హారతి మంత్రపుష్పం చతుర్వేద సేవలు చేశారు. గ్రామస్తులు, భక్తులు స్వామివారికి బిల్వదలాలు సమర్పించారు.



## ఎంపీ గాయత్రి రవికి జర్నలిస్టులు అభినందనలు

**రాజ్యసభ సభ్యులుగా మరోసారి ఎంపిక కావడం పట్ల హర్షం**

**ఖమ్మం ప్రభాతవార్త:-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రెండవసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం పట్ల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజే జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ గాయత్రి రవిని అభినందించారు. శనివారం తన నివాసానికి వెళ్లి ఎంపీకి పూలబుకే అందజేసి శాలువాతో సత్కరించారు. టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి ఆధ్వర్యంలో జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా వద్దిరాజు రవిచంద్రను కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీతో మాట్లాడారు. భవిష్యత్తులో ప్రజా ఆకాంక్ష మేరకు రాజకీయంగా మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీను, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజినికాంత్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, మీడియా ఇంచార్జి పేరబోయిన తిరుపతిరావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, సహాయ కార్యదర్శి ఎస్‌కె.జానిపాషా, జిల్లా నాయకులు ముత్యాల కోటేశ్వరరావు, మందుల ఉపేందర్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి టిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్‌రెడ్డి, వెంకట్ కృష్ణ, నాయకులు సంతోష్, మురళి, నల్లమోతు శ్రీను, ఎం.వెంక టేశ్వర్లు, శేఖర్, తెలుగు ప్రభ శ్రీనివాస్, నాయుడు, రమేష్, పులి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి భారీ విరాళం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** తాళ్ళూరి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మాజీ తానా అధ్యక్షుడు, ప్రముఖ ఎన్నారై భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి అవ్వ డంతో శనివారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, కళాశాల అభివృద్ధి మా జీ చైర్మన్ అడుసుమల్లి జగదీష్, కమిటీ సభ్యు డు చావా లక్ష్మీనారాయణ, భద్రాద్రి కళా భార తి కో.ఆర్డినేటర్ అల్లం నాగేశ్వరరావు, తాళ్ళూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీలతో కళాశాలను సందర్శించారు. కళాశాలలో తమ కు ఉన్న అనుభూతులు సిబ్బందితో పంచుకుని కళాశాల అభివృద్ధికి కావాల్సిన సౌకర్యాలను కల్పించు టకు తమ వంతు బాధ్యతగా ప్రిన్సిపల్ పి.హెచ్.కృష్ణవేణి, సిబ్బందితో చర్చించి స్థానిక



శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు నూతన భవన నిర్మాణం కొరకు రూ. 50లక్షలు మంజూరు చేయగా, దానికి అను బంధంగా డా.జయశేఖర్ తాళ్ళూరి ట్రస్ట్ ద్వా రా రూ.50 లక్షల విరాళం ఇస్తామనం ప్రకటించా రు. ఈ కళాశాల అభివృద్ధిలో భాగం గా నిధులు కేటాయించినందుకు గాను ఎమ్మె ల్యే డా.తెల్లం వెంకట్రావు, తాళ్ళూరి జయ శేఖర్ కు ప్రభు త్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పల్ పి.హెచ్. కృష్ణవేణి, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు అత్యంత వైభవంగా వేద పండితులు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు రుద్రహోమం నిర్వహించారు. భక్తులతో ఆలయ పరిసరాలు



కిక్కిరిసిపోయాయి. రాత్రి 7 గంటల నుండి అన్నప్రసాద కార్యక్రమం రాత్రి 9 గంటలకు స్వామివారి కళ్యాణ తంతు ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కనుల విందుగా ఆది ముక్తీశ్వర శుభానందల కళ్యాణ వేడుక

**-పాల్గొన్న పోలీసు ఉన్నత అధికారులు**



**కాళేశ్వరం, మార్చి 9, ప్రభాతవార్త**

కాళేశ్వర మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ ఆది ముక్తీశ్వర స్వామివారి ఆలయంలో పూర్ణాహుతి, శ్రీ ఆది ముక్తీశ్వర శుభానందల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి కాటారం సిఐ నాగార్జున రావు, మహదేవపూర్ సిఐ రాజేశ్వర రావు, కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ కుటుంబ సమేతంగా హాజరై కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం వారిని ఈఓ మారుతి స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు. అర్చకులు వేదపండితులు సీఐలకు, ఎస్సై భవాని సేన్‌కు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గందెసిరి సత్యనారాయణ, గందెసిరి మధుసూదన్‌లు ఉన్నారు.

## పరిశోధక విద్యార్థికి యువపురస్కార్ అవార్డు



ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :

కేయూలోని రాజనీతిశాస్త్ర విభాగంకు చెందిన గుడ్డేటి నరేష్‌కుమార్‌కు నేషనల్ యూత్ ప్రాజెక్టు సంస్థ తెలంగాణ విభాగం వారు 2024సంవత్సరానికి గాను డా.ఎస్.ఎన్.సుబ్బారావు యూత్ అవార్డును ప్రధానం చేశారు. ఈసంస్థ భారతదేశం వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న యువత, సంస్థలను గుర్తిస్తూ వారికి యువశక్తి పురస్కార్ అనే అవార్డును ప్రధానం చేస్తుంది. కాగా, ఈసంవత్సరానికి గాను సామాజిక సేవారంగాలలో చేస్తున్న కృషికి గాను కేయూ పరిశోధక విద్యార్థి గుడ్డేటి నరేష్‌కుమార్ వి కెన్ డూ సంస్థ ద్వారా నిర్వహించిన సేవా కార్యక్రమాలనకు గాను హన్మకొండలోని కాదంబరి ఒకేషనల్ జూనియర్ కళాశాల నిర్వహించి కార్యక్రమంలో నేషనల్ యూత్ ప్రాజెక్టు తెలంగాణ యూనిట్ అధ్యక్షులు కన్నెలేని యాదవరాజు అవార్డును ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో యాదవరాజు మాట్లాడుతూ నరేష్‌కుమార్ తన సంస్థ వి కెన్ డూ ద్వారా చేసిన సామాజిక సేవలు అయినా అవగాన సదస్సులు, రక్తధాన శిబిరాలు, అనాథ పిల్లలు, వృద్ధాశ్రమాల్లో వివిధ సహాయ కార్యక్రమాలు చాలా గొప్పగా ఉన్నాయని, అంతర్జాతీయ స్థాయి అవార్డులకు సరిపడే కార్యక్రమాలు ఉన్నాయని అభినందించారు. అవార్డు గ్రహీత నరేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు తన సామాజిక బాధ్యతను పెంచాయని, భవిష్యత్‌లో ఈసంస్థ కార్యక్రమాలను మరింత విస్తృత పరుస్తానని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బోయిని రాజేందర్, సూర్యదేవర వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సూర్యదేవర కార్తిక్, సెంటర్ ఫర్ దళిత బహుజన స్టడీస్ అధ్యక్షులు డా.నాగరాజు, వాడపల్లి పంజాల అశోక్, జంగిలి శ్రీనివాసరావు, దుర్గం నాగరాజు, సంస్థ ప్రతినిధులు, కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని సమక్షంలో వేల్పుల సారంగపాణి సీపీఐలో చేరిక

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో హనుమకొండకు చెందిన కార్మిక నాయకులు వేల్పుల సారంగపాణి సిపిఐలో చేరారు. శనివారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముగ్దుంభవన్‌లో ఈ మేరకు కూనంనేని సాంబశివరావు సిపిఐలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. సిపిఐలో చేరిన వారిలో వేల్పుల సారంగపాణితో పాటు కోమటి రమేష్, గండు సత్యం తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరవు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నదని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు సాధించడంలో ముందంజలో ఉందని అన్నారు. నగరంలో కార్మిక నాయకులుగా పనిచేస్తున్న వేల్పుల సారంగపాణి లాంటి వారు సిపిఐలో చేరడం హర్షనీయమని అన్నారు. రానున్న రోజులలో పార్టీని మరింత




బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, అదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్‌కే.బాషుమియా, మద్దెల ఎల్లేష్, నాయకులు ఏశబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య మహిళా కార్మికులకు సన్మానం



ప్రభాతవార్త-కరీమాబాద్:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 34 డివిజన్ శివనగర్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆదేశాల మేరకు మహిళా అధ్యక్షురాలు జీ.ఇందిరా, కూరపాటి రాధిక సుకన్యరాధా కార్పొరేటర్ సహాయకుడు పజ్జూరి అంజయ్య గూడూరు మధుసూదన్ తడికపల్లి భాస్కర్ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. శనివారం బిఆర్ఎస్ అధ్యక్షురాలు ఇందిరా మాట్లాడుతూ పారిశుద్ధ్య మహిళా కార్మికులను వాళ్లు చేస్తున్న సేవలను గుర్తించారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

ప్రభాతవార్త- కరీమాబాద్:

వరంగల్‌లోని కరీమాబాద్ ప్రాంతానికి చెందిన ఎరుకల మహేందర్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతిపట్ల ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయనతో తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## కల్యాణ వైభోగమే...



పరకాల, మార్చి 9, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని భవాని కుంకుమేశ్వరాలయంలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది.వేద మంత్రోచ్చరణల మధ్య మూడు గంటల పాటు కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది.హర హర మహాదేవ శంభో శంకర్.. ఓం నమ:శివాయ అంటూ భక్తుల శివనామస్మరణతో సిద్దేశ్వరాలయం మార్మోగింది.శివపార్వతులను పట్టువస్త్రాలతో అలంకరించారు.ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు వేశారు.కల్యాణ మండపాన్ని పూలతో అలంకరించారు.శివపార్వతుల వివాహ వేడుకలు చూస్తున్నంత సేపు భక్తులు తన్మత్వయంతో పులకరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దంపతులు హాజరై పట్టు వస్త్రాలను సమర్పించి వేడుకల్లో పాల్గొన్నారు.కళ్యాణానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

ముస్తఫా వాపూర్ అంబేద్కర్ గ్రామ శాఖ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్లు అయిన బొల్లంపల్లి రాజు, ఎల్తురు ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిప్యాల ప్రకాష్ హాజరై, నూతన కమిటీ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా ఇల్లందుల కిషోర్, ఉపాధ్యక్షులుగా బొడ్డు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా కనకం వినయ్, కోఆర్డినేటర్‌గా మిడిదొడ్డి సర్జన్, సహాయ కార్యదర్శిగా గూడూరు విజయ్‌కుమార్, కోశాధికారిగా మాదుగుల ప్రఫాక్, కార్యదర్శులుగా అజ్మీర్, బిక్షపతి తదితరులు ఎన్నికయ్యారు.




## మౌలానా వర్సిటీకి జాతీయ ఉత్తమ స్టడీ సెంటర్



ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉన్న మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ డిస్టెన్స్ స్టడీ సెంటర్‌కు జాతీయ స్థాయిలో ఉత్తమ స్టడీ సెంటర్‌గా గుర్తింపు పొందిందని, ఈమేరకు మౌలానా ఉర్దూ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ సర్టిఫికెట్స్ ఇచ్చినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.పి.జ్యోతి తెలిపారు. వరంగల్ స్టడీ సెంటర్‌లో డిగ్రీ, పీజీ కోర్సులను కూడా నిర్వహిస్తున్నారని, డిగ్రీలో 200మంది పీజీకోర్సులో 100మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. జాతీయస్థాయిలో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్టడీ సెంటర్‌కు ఉత్తమ స్టడీ సెంటర్ అవార్డు రావడం సంతోషకరమైన విషయమని, విద్యాబోధనలో ఎప్పటికప్పుడు యూనివర్శిటీ క్యాలెండర్ ప్రకారంగా తరగతుల నిర్వహణ, పరీక్షల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేరకు మౌలానా ఆజ్, ఉర్దూ, జ్యోతి కళాశాలలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, స్టడీసెంటర్ అధ్యాపకుడు హాలీం కురిషి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేయూకు వర్కింగ్ డే

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీలో వివిధ హాస్టల్ భవనాలు, భవనాలు ప్రారంభించడానికి మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు వస్తున్నారు కాబట్టి ఆదివారం ఈనెల 10వ తేదీ కాకతీయ యూనివర్శిటీలో అన్ని విభాగాలకు పనిదినం అని, రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## నారీ శక్తికి మోడీ జీ బహుమతి

-మహిళ మోర్చా నాయకురాలు వెలిశెట్టి శారద

పరకాల, మార్చి 9, ప్రభాతవార్త



మహిళ దినోత్సవం సందర్భంగా నారీ శక్తికి మోడీ జీ బహుమతి.ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 33కోట్ల మంది వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని మహిళ మోర్చా సీనియర్ నాయకురాలు వెలిశెట్టి శారద తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వంట గ్యాస్‌పై ధర రూ.100లు తగ్గించడంతో మహిళలకు లబ్ది చేకూరిందని పేర్కొన్నారు.మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని,వంట గ్యాస్ సిలిండర్ పై రూ.100 తగ్గిస్తున్నట్లు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించారని అన్నారు.దీనివల్ల లక్షలాది కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు.ముఖ్యంగా నారీ శక్తికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.వంటగ్యాస్‌ను అందుబాటు ధరలో అందించడం వల్ల కుటుంబాలు అభివృద్ధి, శ్రేయస్సుకు మద్దతునిస్తున్నామని ఆమె తెలిపారు.మహిళా సాధికారల.సులభతర జీవనవిధానాన్ని అందించడంలో భాగంగానే ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.దేశంలోని సోదరీమణులందరి తరపున ప్రధాన మోదీకి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# ములుగు శివాలయంలో శివరాత్రి కార్యక్రమాలు

### బరిగలపల్లి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

### విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ప్రధానోపాధ్యాయులు

ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :

మహా శివరాత్రి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని శివాలయంలో జాగరణ కార్యక్రమంలో భాగంగా బరిగలపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల కళా ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. సర్కారు బడి నిన్ను పిలుస్తుంది. పాడుదమా స్వేచ్ఛా గీతం, ఆదివాసీ కోయ నృత్యం, చిన్నారి విద్యార్థుల ఏకపాత్రాభినయాలు వంటి నృత్య ప్రదర్శన లు అద్భుతంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, మాజీ సర్పంచ్ గరిగ లత



నర్సింగారావు, శివాలయం కమిటీ నిర్వాహకులు సిరికొండ బలరాం, రాణాప్రతాప్‌లు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని సాధన స్కూల్ ప్రక్కన గ్రౌండ్‌లో ఈ నెల 10న ఆదివారం రోజున సర్వర్ చారిటబుల్ ట్రస్టు అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటలకు మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నట్లు సర్వర్ చారిటబుల్ ట్రస్టు అండ్ ఫౌండేషన్ చైర్మన్, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ తెలిపారు. మహిళల సాధికారత, చట్టాలపై అవగాహన, స్వయం సహాయక రంగాలలో రాణించడం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు



ఆమె పేర్కొన్నారు. మహిళా దినోత్సవం కార్యక్రమానికి మహిళలందరు హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# 12న ములుగు, వెంకటాపూర్ మండలాల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

### కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :



పార్లంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 12న ములుగు, వెంకటాపూర్ మండలాల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తెలిపారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుపై సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ములుగు, వెంకటాపూర్ మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మండల పార్టీ కమిటీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, చైర్మన్‌లు, అనుబంధ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు విధిగా హాజరై విజయవంతం చేయాలని లక్ష్మణ్ బాబు పిలుపునిచారు.

# బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు ఔదార్యం

### దీర్ఘకాల రోగులకు రూ. 30 వేలు ఆర్థిక సహాయం

### కృతజ్ఞతలు తెలియజేసిన యువకులు, తల్లిదండ్రులు

ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :

ములుగు మండలంలోని జాకారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు దీర్ఘకాల వ్యాధితో బాధపడుతుండగా, ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారికి మందుల కోసం రూ. 30 వేలు అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ అబ్బాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఆరెల్లి రవి తన ఇద్దరు కుమారులు గత కొన్నేళ్లుగా నరాలకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుండేవాడని, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వారికి చికిత్స, మందుల కోసం ప్రతి నెల డబ్బులు అందేవని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు జరిగినప్పటి నుండి వారికి ఆర్థిక ఇబ్బందులు వచ్చి పడ్డాయి. గత మూడు నెలలుగా వారికి డబ్బులు రాకపోవడంతో ఇబ్బందికి గురయ్యారు. స్థానిక నాయకుల ద్వారా ఆయనకు సమాచారం అందడంతో వెంటనే స్పందించి



గ్రామానికి చేరుకొని వారిని పరామర్శించి యువకులకు మందుల కోసం ముప్పయి వేల రూపాయలు అందజేసి లక్ష్మణ్ బాబు తన ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న యువకులు, వారి తల్లిదండ్రులు లక్ష్మణ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, గ్రామస్థులు తెలిపారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

### ఎంపిపి నెమ్మాది భిక్షం

పెన్‌పహాడ్,9మార్చి,ప్రభాతవార్త:

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఎంపిపి నెమ్మాది భిక్షం అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో రెండోరోజు కొనసాగుతున్న శ్రీ త్రికుటేశ్వరాలయం వద్ద మహాశివరాత్రి జాతర సందర్భంగా సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి సునిత దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు అన్నదానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ నాతాల జానకి రామ్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, మాజి సర్పంచ్ రాయిాలి లక్ష్మి శ్రీనివాస్, నాయకులు సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, ముదిరెడ్డి అనిల్‌రెడ్డి, కొండ జానకి రాములు, ఒగ్గు సతీష ్, శ్రవణ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# అమరావతి పాఠశాలలో మహిళా దినోత్సవం

### మహిళలు సాధికారత దిశలో ఎదగాలి

### ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య

వెంకటాపూర్, మార్చి 9, ప్రభాతవార్త :




వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని అమరావతి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలు అంతటి సుమలత, యాదండ్ల కవిత, పుట్ట నవ్య, పొన్నం మౌనిక, ఇనకొండ రోజా, జేరుపోతు ఇందు లకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య మాట్లాడుతూ మహిళలు సమాజంలో దిక్సూచిలని అన్నారు. మహిళలు సాధికారత దిశగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మూల రాజయ్య, వీరగాని ఆనందం, జేరుపోతుల కిరణ్, వైనాల కిరణ్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా హుస్సేన్ నాయక్

### శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర

### నాయకులు భూక్య రాజు నాయక్

ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :



జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా మానుకోటకు చెందిన గిరిజన మోర్చ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్‌ను ములుగు బిజెపి రాష్ట్ర నాయకులు జాటోతు రాజు నాయక్ శనివారం కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ హుస్సేన్ నాయక్ బిజెపి పార్టీలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నాడని ఆయన సేవలను గుర్తించిన బిజెపి అధిష్టానం జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా నియమించారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు.

# రిపోర్టర్ రమేష్‌కు డా.రవీందర్ ఆర్థిక సహాయం

ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :



ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన వి 6 రిపోర్టర్ రమేష్ గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న జాగృతి ములుగు జిల్లా అధ్యక్షుడు డా. పోరిక రవీందర్ ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి మనో ధైర్యం నింపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

# శివనామ ధ్వనితో ప్రతిధ్వనించిన శివాలయాలు

*సంగెం, మార్చి 08, ప్రభాతవార్త:-*

సంగెం మండల కేంద్రములో స్వయంబుగా వెలిసిన సంగమేశ్వర ఆలయాముతో పాటు తీగరాజుపల్లి, గవిచర్ల, కుంటపల్లి, చింతలపల్లి, ఆశలపల్లి గ్రామల్లోని శివాలాయాల్లో భక్తులు తెల్లవారుజాము నుండే ఆలయాలకు వెలుతుండంతో శివలాయాలన్ని భక్తులతో ఉదయం నుండి రాత్రి వరకు ఎడతెరపి లేకుండా కిటకిటలాడాయి. సంభో శంకర హరహర మహాదేవ్ ఓం నమోశివాయ అనే నామ స్మరణంతో ఆలయాలన్ని





ప్రతిధ్వనితో మారుమ్రోగాయి. ఆలయ ప్రాంగనములోనే శివ భక్తులు శివ జపం చేసుకుంటూ భక్తి పరవశం పొందారు. శివలాయాల్లు లేని గ్రామాల్లో తెల్లవారుజామున 4 గంటల నుండి మైకుల్లోను, డీజే సౌండ్‌లతోను శివనామ స్మరణ పాటలతో పల్లెలన్ని మారుమ్రోగాయి. భక్తుల హృదయస్పందనలు ఆ యొక్క పరమేశ్వరుడి నామంతో ప్రతి అనుఅనువు ప్రతి స్పందించి పోయాయి. సంగెం మండల కేంద్రంలోని సంగమేశ్వర అలయాలంకు చుట్టూప్రక్కల గ్రామాల నుండి భక్తులు భారీగా చేరుకొని సంగమేశ్వరుడుని దంర్శించుకొని తెల్లవారుజాము వరకు శివ ధ్యానములోనే ఉండిపోయారు. సంగమేశ్వర కమిటి వారు ఆలయాన్ని ఎంతో ఘోభయానంగా అలంకరించారు. సంగమేశ్వర ఆలయము ఆనుకొని చెరువు ఉండడంతో దేవలయంపై అలంకరించన విధ్యుత్ కాంతులు చెరువులోని నీటిపై వెదజల్లుతుంటే నీటిపై వస్తున్న అలలకు కాంతులు తలకుతలకుమని మెరుస్తుంటే శివాలయం నీటిపై తేలిఆడుతుందా అనే అనుభూతిని భక్తులకు కలిగించింది. సంగమేశ్వర ఆలయ కమిటివారు ఆలయ ప్రాగంణములో ఏర్పాటు గావించిన సాంసుఖృతిక కార్యక్రమాలు భక్తులను కనువింధు చేస్తూ తెల్లవారుజాము వరకు భక్తుల హృదయాలలో రంజింపచేసాయి. ఆలయ ప్రధాన అర్చకలు అప్పె నాగేంద్రశర్మ, అప్పె నాగార్జునశర్మ ఈ నెల 5 నుండి చివరి శివ కళ్యాణ మహోత్సవము వరకు అత్యంత వైభవపేతంగా శివరాత్రి మహోత్సవాలను నిర్వహించారు. సంగెం మండల ఎస్సై లావుడ్య నరేష్ ఆద్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు భద్రత కల్పించారు.

**సంగమేశ్వరుని ఆశిసులు పొందిన మాజీ ఎమ్మేల్య చల్ల......**

మహాశివరాత్రి సంధర్బంగా సంగమేశ్వర స్వామిని పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మేల్య చల్ల ధర్మారెడ్డి జ్యోతి దపంతలు దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటి చైర్మన్ కందకట్ల నరహరితో పాటు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చల్లా దంపతలు సంగమేశ్వరుడికి రుద్రాబిషేకంతో పాటు ప్రత్యేక పూజటు నిర్వహించారు పూజ అనంతరం దర్మారెడ్డి మాట్లాడుతూ పరమశివుని అశిసులతో నియోజకవర్గ ప్రజలు ఆయూ:ఆరోగ్యాలతో అష్ఠఐస్వారలతో సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని కోరారు. అంతార్జజాతీయ మహిళ దినోత్సవ సందర్బంగా మహిళలకు ఆ యొక్క ఈశ్వరుని అనుగ్రహం కలగాలని సుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందకట్ల కళావతి, జెడ్పిటీసి గూడ సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ భుక్క మల్లయ్య ఎంపీటీసీలు రంగరాజు నరసింహస్వామి, ఎమ్ మల్లయ్య, ఆలయ కమిటి సభ్యులు, బీఆర్‌స్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నడికూడ కాంగ్రేస్ గ్రామ స్థాయి నాయకుల్లో అంతర్మదనం

## మారుతున్న రాజకీయ సమీకరణాలు

## బీఆర్ఎస్,బీజేపి నాయకుల చూపు కాంగ్రేస్ వైపు

*నడికూడ,ప్రభాతవార్త:*

గత పది సంవత్సరాలుగా కాంగ్రేస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో అప్పటి అధికార పార్టీ నాయకులు,ప్రజాప్రతినిదులతో గ్రామ స్తాయి నాయకులు,కార్యకర్తలు వేదింపులకు గురువుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే మారిన రాజకీయ పరిణామాల నేపద్యంలో పరకాలలో బీఆర్ఎస్ ఓటమి పాలయి కాంగ్రేస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గెలు పొందారు. కాంగ్రేస్ అధికారం రావడంతో కొందరు బీఆర్ఎస్ ప్రజాప్రతినిదులు, నాయకులు,కార్యకర్తలు కాంగ్రేస్ వైపు చూస్తున్నారు.దీంతో గతం నుండి కాంగ్రేస్‌లో పార్టీలో ఉన్న నాయకులకు మింగుడుపడడం లేదని తెలుస్తుంది. అప్పటి ప్రజాప్రతినిదులు తిరిగి మళ్లీ సర్పంచ్‌లుగా,వార్డు మెంబర్లుగా, ఎంపిటిసిలుగా గెలవాలంటే బీఆర్ఎస్‌లో ఉంటే సాద్యం కాదని కొందరు భావిస్తుండగా మరికొందరు పెండింగ్ బిల్లుల రావాలన్నా, రాజకీయంగా ఎదగాలన్నా అధికార కాంగ్రేస్‌లో ఉంటేనే రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అధికార కాంగ్రేస్ వైపు చూస్తున్నట్టుగా సమాచారం. దీంతో పార్టీ జెండా పట్టుకొని పార్టీ కోసం కష్టపడిన నాయకుల్లో తమకు ఎక్కడ అవకాశం దక్కదోనన్న బెంగ వారిలో కనపడుతుంది.దీంతో పాత కాంగ్రేస్ నాయకుల్లో అంతర్మదనం మొదలైనట్లుగా తెలుస్తుంది.ఇటీవల నడికూడ మండలంలో వివిద గ్రామాల బీజేపి,బీఆర్ఎస్ నాయకులు బారీ సంఖ్యలో కాంగ్రేస్ పార్టీలో చేరికలు జరిగాయి.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.అయితే ఈ చేరికలపై కొందరు కాంగ్రేస్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తునట్టుగా తెలుస్తుంది. అసెంబ్లీ ఎన్నికల ముందు కొందరు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీ నాయకుల వ్యతిరేకతతో కాంగ్రేస్‌లో చేరగా కాంగ్రేస్ పార్టీలో కొత్త ఉత్సాహం కనపడిందని ప్రజల్లో కూడా వ్యక్తం అయింది.ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం వారు కృషి చేశారు ఆ నాయకులపై ఉన్న వ్యతిరేకతతోనే ప్రజలు కాంగ్రేస్‌కు పట్టం కట్టగా మళ్లీ వారిని పార్టీలోకి తీసుకోవడంపై కొందరు నాయకుల్లో అసహనం వ్యక్తం చేస్తున్నారు.అంతే కాకుండా కాంగ్రేస్‌లో పాత నాయకులకు,ఎన్నికల ముందు పార్టీలో జాయిన్ అయిన నాయకులకు మద్య ప్రియారిటీ విషయంలో కొంత కోల్డ్ వార్ నడుస్తున్నగా తెలుస్తుంది.రాష్ట్రంలో ప్రభుత్వం మారి మార్పు కనపడుతుందని ప్రజలు బావిస్తున్నారు.కాని మారుతున్న రాజకీయ పరిణామాలతో ప్రజల్లో అసహనం వ్యక్తం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

## డాక్టర్లు హెచ్.సంధ్యారాణి, ఉషారాణి, వై.పద్మ

*పోచమ్మ మైదాన్, మార్చి 09, ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ హెచ్.సంధ్యారాణి, (కెఎంసి మాజీ ప్రిన్సిపాల్), డాక్టర్ ఉషారాణి, డాక్టర్ వై.పద్మ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళా డాక్టర్లు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం మహిళ డాక్టర్లను ఆస్పత్రి యాజమాన్యం పుష్పగుచ్చాలు అందించి శాలువ, మెమెంటోలతో ఘనంగా సన్మానించింది. డాక్టర్ హెచ్. సంధ్యారాణి, డాక్టర్ ఎన్.ఉషారాణి, డాక్టర్ వై.పద్మ (సికెఎం మాజీ సూపరిటెండెంట్), డాక్టర్ కస్తూరి ప్రమీల (ఐఎంఏ స్టేట్), డాక్టర్ ఆర్.మాధవి, (కార్డియాలజిస్టు), డాక్టర్ మేఘన (ఫిజిషియన్) డాక్టర్ శ్రావ్య రెడ్డి ( సర్జన్)లను కూడా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతిని సాధించడమే కాకుండా మహిళా సాధికారత కోసం పురుషులపై ఆధిక్యత సాధించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా మహిళలందరూ విద్యావంతులు కావాలని, తద్వారా కుటుంబంతో పాటు సమాజం కూడా బాగుటుందని తెలిపారు. వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో సన్మాన గ్రహీతలతో పాటు డాక్టర్ ప్రసన్న, డాక్టర్ సరిత, విద్యాధరి, హెచ్‌ఆర్ మౌనిక, జ్యోతి, తేజ, గౌతమి, ఝాన్సీ, నివేదిత, స్వర్ణలత, రజిత, స్వాతి, సాగరిక, ఆస్మా, శిరీష, ఫర్జాన, అక్షయ తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం



# డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

*ఏటూర్‌నాగారం, మార్చి 09, ప్రభాతవార్త:*

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల ములుగు ఐటిడిఎ పరిధిలోని పిఎంఆర్‌సి భవన్ ఏటూర్‌నాగారం నందు డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సారానికి గాను ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా. వి. ఉమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గురుకుల సెట్, కామన్ ఎంట్రన్స్ పరీక్షకొరకై ఈనెల 2వ తేదీ నుండి ఏప్రిల్ 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థిణులకు ఏప్రిల్ 28వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు.

# బిజెపి మండల సారధిగా బలవంతుల రాజు

*హసన్‌పర్తి (ఆత్మకూరు)ప్రభాతవార్త*



నీరుకుళ్ల గ్రామానికి చెందిన బలవంతుల రాజు బిజెపీ పార్టి మండల అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు శనివారం రాజు తెలిపారు.తనను మండల అధ్యక్షుడిగా నియమించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రావు పద్మకు ధాన్య వాదాలు తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన పార్టి నాయ కులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కేటిఆర్‌ను కలిసిన నాయకులు

*ప్రభాతవార్త-కరీమాబాద్:*



హైద రాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ని మాజీ ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వ ర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వారితో పాటు డిప్యూటి మేయర్ రిజ్వానా శమిమ్ మసూద్, కార్పొరేటర్లు, మారుపల్ల రవి, పల్లం పద్మరవి, సిద్దం రాజు, గందె కల్పన నవీన్, బోగి సువర్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్‌కు ఎంపి టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు,నాయకులు

*నాగార్జునసాగర్, మార్చి 9, ప్రభాతవార్త:*


నల్లగొండ ఎంపి అభ్యర్థిగా కుందూరు రఘువీర్‌రెడ్డిని కాంగ్రెస్ అదిష్టానం ప్రకటించడం పట్ల నందికొండ కాంగ్రెస్ కౌన్సిలర్‌లు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కుందూరు రఘువీర్‌రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో రఘువీర్‌ను గెలిపించు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. రఘువీర్ గెలుపు కొరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మంగ్తా నాయక్, పగడాల నాగరాజు, ఆదాసు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా స్వామివారి కళ్యాణం

**కురవి, మార్చి 9, ప్రభాతవార్త**

కురవి మండల కేంద్రంలోని శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కురవి మండల కేంద్రంలోని శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి ఉత్సవ మూర్తులను స్వామివారిని, అమ్మవారిని వేరు వేరు సేవలపై శుక్రవారం రాత్రి ఊరేగించి గ్రామ నడిబొద్దులో స్వామివారికి అమ్మవారికి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. కురవి గ్రామస్తులు మంగళహారతులు స్వామివారి



ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్వామివారి, అమ్మవారి ఉత్సవ మూర్తులను నాగేంద్రస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణమండపం వద్ద స్వామివారి ఊరేగింపు చావలను ఉత్సవ మూర్తులను కళ్యాణ వేదికపై వేంచేశారు. అనంతరం వేదమంత్రోశ్చరణల మధ్య ఆలయ వంశంపార్యం పర్యాక్షకులు పెనుగొండ అనిల్‌కుమార్‌స్వామి వారి ఉత్సవ మూర్తులను కళ్యాణమండంపంపై వేంచేసి స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ఆలయ చైర్మన్ కొన్ని రవీందర్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలను జిల్లా ఎస్సీ దంపతులు స్వామివారి తలంబ్రాలను కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం వేదమంత్రోశ్చరణల మధ్య స్వామివారి కళ్యాణం



వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ వేదమంత్ర ఛానల్ మధ్య శనివారం తెల్లవారు జామున ఒంటిగంట ప్రాంతంలో మహా గణపతి పూజ పుణ్యావాహాచనం విశేష సంకల్పం, కంకణ పూజ, యజ్ఞోపవీత ధారణ స్వామి వారికి అమ్మవారికి భాషదారణ స్వామి వారికి, అమ్మ వారికి పట్టువస్త్రాల సమర్పణ, అనంతరం వేద మంత్రలు మాంగల్య ధారణ అనంతరం తలంబ్రాలు, వేద ఆశీర్వచనంతో స్వామివారి కళ్యానం పరిసమాప్తమైంది. కురవి ఆలయంలో ఏర్పాటు చేసిన మహాన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్ర నాయక్ మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాంబారు అన్న ప్రసాదాన్ని స్వీక రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశం పరంపర్య అర్చకులు పెనుగొండ అనిల్ కుమార్ శర్మ,



రమేష్, శివుడు, శ్రీనివాసులు, విజయ్ కుమార్, పున్యమూర్తి రవితేజ, ఆలయ వేద పండితులు, బాలకృష్ణ, శ్రీకాంత్, ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొన్ని రవీందర్‌రెడ్డి దంపతులు, జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ దంప తులు, కొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమ్మంటి వీరభద్రగౌడ్, నారాయణ రాజేంద్రకుమార్, ఆలయ ధర్మకర్తలు బాలగోని శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, పొద్దుటూరి సత్య నారాయణ, ఉప్పలయ్య, సద్గురు బక్షసోమ్లా, బిక్షపతి, దొంగల జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, ధర్మ కర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర నాగేశ్వర్ రావు, వీరభద్రం, ఆరె మోహన్‌రావు, మాది వీరభద్రం, వీరన్న, పలువురు భక్తులు, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆలయాల అభివృద్ధికి సహకారమందిస్తా

**గూడూరు, మార్చి 9, ప్రభాతవార్త**

ఆలయాల అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరులోని సనాతన శివాలయాన్ని సతీ సమేతంగా శుక్రవారం రాత్రి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గుడిలో విగ్రహాల రూపంలో ఉన్న పార్వతీ పరమేశ్వరులను దర్శించుకొని శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవంలో పాల్గొని భక్తులనుద్దేశించి మాట్లాడారు. గతంలో బద్దిపోచమ్మ గుడి నిర్మాణం సందర్భంగా తన సాయం కోరినపుడు అందించడం జరిగిందని, ఇప్పుడు బద్దిపోచమ్మగుడి, శివాలయాలకు వెళ్లే రహదారులు అభివృద్ధి చేసేందుకు తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ.12 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. దైవ కృప వల్లనే తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం రావడం, అధిక మెజారిటీతో గెలవడం జరిగిందన్నారు. ప్రతి కార్యక్రమానికి తనను ఆహ్వానించి ఆదరిస్తున్న శివాలయ కమిటీ ప్రతిని ధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మురళీ నాయక్‌ను ఆయన సతీమణి ఉమానాయక్‌ను శాలు వాలతో సత్కరించారు. అదే విధంగా ఆలయంలో కోతుల బెడదను నివారించేందుకు చుట్టు ఉన్న ప్రహరీగోడకు సోలార్‌పెన్సింగ్ పెట్టించేందుకు ముందుకొచ్చిన స్థానికుడైన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, సునిత దంపతులను ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటు నందించే క్రమంలో వార్షిక శాశ్వత



సభ్యత్వం తీసుకున్న భక్తులను కూడా ఈవేదికపై సన్మానించారు. రెండు గంటల పాటు ఆలయ ప్రాంగణంలోనే ఉన్న ఎమ్మెల్యే కళ్యా ణోత్సవ వేడుకను ఆద్యంతం వీక్షించారు. రాత్రి 2 గంటల వరకు ఉత్సవాలు కొనసాగాయి. ఆలయ అర్చకుడు భానుశాస్త్రి ఆధ్వర్యంలో అర్చకుల బృందం మూడు రోజుల పాటు తమ వేదమంత్రోచ్చరణతో దైవ కార్యక్రమాలు నిర్వహించగా కమిటీ ప్రతినిధులు శ్రీపాల్‌రెడ్డి, సాగర్, శివ, శ్రీనివాస్, యుగంధర్‌లతో పాటు పలువురు శివరాత్రి ఉత్సవాలు విజయవంత మయ్యేందుకు కృషి చేసారు.

## అధైర్య పడొద్దు, అంతా సర్దుకుంటుంది

### డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో డా. విపిన్

**వాజేడు, మార్చి 09, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో ఉన్న జ్వరాలు తగ్గ ముఖం పడుతున్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కేవలం వైరస్ ద్వారానే జ్వరాలు, అనంతరం కీళ్లనొప్పులు, ర్యాసెస్ వస్తున్నాయని ప్రాథమిక వైద్యశాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో డా. విపిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 70 మందిని గుర్తించి 49 మంది రక్త పూతలను డిహబ్‌కు పపండం జరిగిందని, 60 మందికి పైగా తగ్గుముఖం పట్టిందని, మరో 10 మంది రికవరీ దశలో ఉన్నారని ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురికావొద్దని ఆయన అన్నారు. ఇంట్లో జ్వరంతో ఉన్న వ్యక్తికి భౌతిక దూరం పాటించడంతో పాటు మాస్క్ ధరించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలో ఆర్ఎంపీలతో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఉంటే స్థానిక వైద్యులకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. మహేందర్, డా. అభినవ్, డా. రాహెల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటికీ సర్వే**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం రెండు వైద్య బృంధాలు డా. మహేంద్ర, డా. అభినవ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికీ సర్వే నిర్వహించారు. గ్రామంలో జ్వరాలతో బాధ పడుతున్న వ్యక్తుల రక్తనమూనాలను మరియు యాంటిజన్ టెస్ట్‌లు నిర్వహించి నమూనాలను జిల్లా కేంద్రానికి పంపినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యమ్రంలో హెల్త్ సూపర్ వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్‌లు చిన్న వెకంటేష్, వైద్య సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



## నేడు బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

**పరకాల, మార్చి 9, ప్రభాతవార్త**



పరకాల పట్టణంలోని పద్మశాలి భవన్ ఫంక్షన్ హాల్‌లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పరకాల పట్టణ, మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ కార్య కర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించ నున్నట్లు పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా ధర్మారెడ్డి, ఇతర పార్టీ నేతలు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల్లో గెలుపుకు క్షేత్రస్థాయిలోని అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పరకాల పట్టణ, మండల వారీగా అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చిస్తామని, అలాగే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ కార్య కర్తలకు దిశా నిర్ధేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య నాయ కులు, సమన్వయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్, పిఎసిఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, పట్టణ కమిటీ, అన్ని వార్డు కమిటీల అధ్య క్షులు, కార్యదర్శులు, పూర్తి కమిటీలు, అనుబంధ సంఘాలు సోషల్ మీడియా, మహిళా, యూత్, విద్యార్థి, బీసీ సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్, కార్మిక, రైతు కమిటీల సభ్యులు హాజరు కావాలని కోరారు.

## పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం.!

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**- కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం**

**భూపాలపల్లి రూరల్, మార్చి 9 ప్రభాతవార్త:**



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మంజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి నియోజక వర్గానికి చెందిన 75 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందన్నారు. గత పాలకుల కంటే భిన్నంగా తాము పని చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, శిరుప అనిల్, కురిమిళ్ల రజిత, నాగవెల్లి సరళ, పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా హుసేన్‌నాయక్

**గూడూరు, మార్చి 9, ప్రభాతవార్త**



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకుడు జాటోతు హుసేన్‌నాయక్ జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా నియామకమయ్యారు. తెలంగాణా రాష్ట్రం నుండి ఆయనకు ఈ అవకాశం దక్కింది. మండలం లోని మచ్చర్ల శివారు తార్యనాయక్‌తండాకు చెందిన హుసేన్‌నాయక్ గత కొన్ని సంవత్సరాలుగా బిజెపిలో కొనసాగుతున్నారు. ఇటీవలి కాలం వరకు ఆయన బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగగా ఐదు మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మానుకోట నియోజవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసారు. మళ్లీ ఇప్పుడు త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో మానుకోట పార్లమెంట్ సెగ్మెంట్ నుండి బిజెపి టికెట్ రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఆయనను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా నియమించింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వ గిరిజన మంత్రిత్వశాఖ నుండి భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి ఆర్ జయ శనివారం ఉత్తర్వులు జారీ చేసారు. కాగా హుసేన్‌నాయక్‌ను కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా నియమించడం పట్ల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేసాయి.

# ఆరవై మంది పారిశుద్ధ్య కార్మికులతో, అంతా శుభ్రమమే

**-ఆలయ ప్రాంగణం వద్ద శానిటేషన్ చేపించిన ప్రత్యేకాధికారులు**



*కాళేశ్వరం, మార్చి 9, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలం కాళేశ్వరం మహ శివరాత్రి మహోత్సవాలలో మూడు రోజులపాటు భక్తుల రద్దీతో ఆలయ పరిసర ప్రాంతంతో పాటు



గోదావరి తీరం అంతా కిటకిటలాడగా శనివారంతో ఉత్సవాలు ముగి యడంతో ఉత్సవాలకు వచ్చిన భక్తులు, చిరు వ్యాపారులు దుకాణదారులు వెళ్లిపోగా ఆలయ ప్రాంగణమంతా చెత్తచెదారంతో కూరుకుపోగా పారిశుద్ధ్య కార్మికులు శానిటేషన్ చేసి బ్లీచింగ్ శుద్ది చేశారు.

**-60మంది కార్మికులతో..**

మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలలో 60మంది పారిశుద్ధ్య కార్మికులతో విధులు నిర్వహించామని మహోత్సవ కార్యక్రమాలు విజయవంతం కావడంలో పారిశుద్ధ్య కార్మికులది కీలక పాత్ర అని పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలను కలిసిన ఆరె సంక్షేమ సంఘంనాయకులు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డిని హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆరె సంక్షేమ సంఘం హనుమ కొండ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. అనంతరం రాజేందర్‌రెడ్డి మాట్లా డుతూ ఆరె కులస్తులతో నాకు అను బంధం ఉంది. వారి జీవనస్థితిగతులపై అవగాహన ఉంది. ఆరె కులస్తుల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం



ఎన్‌జివోస్ కాలనీ రోడ్ తన నివాసంలో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రేవూరి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఏ అవసర మున్నా నన్ను సంప్రదించవచ్చు మీ సమస్యల పరిష్కా రానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె శివాజీ, ప్రధాన కార్యదర్శి వప్రజ కిషన్‌రావు, కమిటీ సభ్యులు కొల్లూరి కండేరావు, పేర్వాల లింగమూర్తి, వాడికారి బాబురావు, కరాబు రాజేశ్వరరావు, లోనె దీపక్‌జి, గురుజాల నిరంజన్‌రావు, హింగే భాస్కర్, తుమ్మనపల్లి శ్రీనివాస్, ఆవెలి శ్రీనివాస్, సిందె శ్రీనివాస్, హనుమకొండ మండల అధ్యక్షుడు అడగాని శివాజీ, ప్రధాన కార్యదర్శి శ్యాంరావు, వాడికారి రాజు, దౌతుబాజి అంజాజిపాల్గొన్నారు.

# ఉద్యోగుల పట్ల మాజీమంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలు సరికావు

**ఖండించిన జిటిఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాశ్‌గౌడ్**

*పోచమ్మ మైదాన్, మార్చి 09, ప్రభాతవార్త*

వరంగల్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగుల వేతనాల పట్ల మాజీమంత్రి హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు సరికాదని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఉపాధ్యాయ సంఘం (జిటిఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాశ్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం రవి వరంగల్ జిల్లా గౌరవాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బోతు వీరాచారి, వీరు జిటిఏ రాష్ట్ర సంఘం పక్షాన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా 35 రోజుల పాటు వేతనాలను, ఉద్యోగాలను సైతం పణంగా పెట్టి సకల జనుల సమ్మెకు ఉద్యోగులు విజయ వంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. ఆ ఉద్యోగుల సమ్మె పార్లమెంట్‌ను సైతం కుదిపే



సిందని, తద్వారా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని వారు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారే ఈ విషయాలు మరిచి ఇపుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దుర దృష్టకరమని పేర్కొన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతులను గౌరవించుకోవాలని, అదే విధంగా ప్రభుత్వంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఉద్యోగులను మరవొద్దని వారు హితువు పలికారు. గత ప్రభుత్వం ఉద్యోగుల వేతన బిల్లులు, డిఎ, పిఆర్‌సి బకాయిలు, మెడికల్ బిల్లులు చివరికి తాము దాచుకున్న జిపిఎఫ్ రుణాల కూడా ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉంచారని, అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహక రించామని గుర్తు చేశారు. ఈ విషయాలన్నింటిని గమనంలోకి తీసుకుని హరీష్‌రావు తన వ్యాఖ్యలను సరి చేసుకోవాలని సూచించారు. ఏసి గదుల్లో ఉండే ప్రభుత్వ ఉద్యోగులకు నెల మొదటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు చెల్లించిందన్న మాజీమంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## వరంగల్ వార్త

# పెద్ద మోరిని సందర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



హన్మకొండ నయీంనగర్‌లో ఉన్న పెద్ద మోరిని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి నాలా పనులను పరిశీలించి నాలా విస్తీర్ణం సైడ్ వాల్స్ పెద్ద మోరి బ్రిడ్జ్ విస్తీర్ణం పైపు లైన్ ఏర్పాటు వీలు అయినంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను హెచ్చరించారు.ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో నయీమ్ నగర్ ప్రాంత ప్రజలు వరదలతో ముంపుకు గురై ఎన్నో బాధలు అవస్థలు ఆస్తి నష్టాలు, ప్రాణ నష్టాలు ఎదుర్కొంటున్నారు.మరోసారి వర్షాకాలంలో ఎలాంటి నీటి ఇబ్బందులు ఉండకూడదు అని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో డీఈలు, ఏఈలు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, నల్ల సత్యనారాయణ, పల్లె రాహుల్ రెడ్డి, మొహమ్మద్ ముస్తాక్ నేహాళ్, కొండుక ప్రదీప్ కుమార్, తడక సుమన్, బాలు నాయక్, నిఖిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేయూకు మంత్రులు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :*

ఈనెల 10వ తేదీ ఉదయం 10గంటలకు కేయూలో వివిధ భవనాలకు ప్రహరీగోడ నిర్మాణాలకు శంకుస్థాపనలు, అదేవిధంగా నూతన భవన ప్రారంభాలు చేపట్టినట్లు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా క్యాంపస్‌లో నిర్మించబడిన కె-హబ్ బిల్డింగ్, సమ్మక్క బాలికలల వసతిగృహం, భారతరత్న పీవీ. నరసింహారావు విజ్ఞానకేంద్ర బిల్డింగ్, పరిపాలన భవన్‌రెండు అంతస్తులు అదేవిధంగా విశ్వవిద్యాలయం చుట్టు ప్రహరీగోడ, సారలమ్మ బాలికల వసతిగృహం, పగిడిద్దరాజు బాలుర వసతిగృహానికి శంకుస్థాపనలు ఉన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన చేపడుతున్నట్లు తెలిపారు. ప్రారంభానికి రాష్ట్ర రెవెన్యూశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, దేవదాయ శాఖమంత్రి కొండ సురేఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ, రవాణ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్, కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్.నాగరాజు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మేడారం ఆరోగ్యం ... ఎంతో పరిశుభ్రం

**-ముమ్మురంగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు**
**-8 బృందాలుగా నాలుగు సెక్టార్‌లలో అధికారుల పర్యవేక్షణ**
**-ఒక్కొక్క టీంకు ఐదుగురు చొప్పున కూలీలు**
**-చీమలదార వలెనే తరలి వస్తున్న భక్తులు**
**-ఎంపీవో శ్రీధర్‌రావు, కార్యదర్శి కొర్నిబెల్లి సతీష్ పర్యవేక్షణ**
**-నిర్లక్ష్యపు నీడలో పనులను పట్టించుకోని ఇంచార్జ్ డీపీవో**

*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతర అనంతరం మేడారం అంతా పరిశుభ్రంగా మారుతుంది. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేస్తున్నారు. చాలా రోజులుగా గ్రామపంచాయతీ అధికారులు కదిలారు. పనుల్లో నిమగ్నమయ్యారు. భక్తులు ఇంకా తరలి వస్తుండగా జాతర ప్రాంతం అంతా రద్దీగా మారింది. గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్, ఎంపీడీవో శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో పనులు సాగుతున్నాయి. భక్తులు వదిలివెళ్ళిన వ్యర్థపదార్థాలు ఎండకు కుళ్లిపోయాయి. దుర్వాసన వెదజల్లకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టారు. 8 ఏరియాలలో 9 టీంలుగా అధికారులు, కార్మికులు పనులు చేస్తున్నారు. మేడారం, రెడ్డిగూడెం, ఎస్టీ కాలనీ, ఆర్టీసీ వై.జంక్షన్ శివరాంసాగర్ ఏరియాలలో ఈ పనులు చేస్తున్నారు. ఏరియాలలో నివసిస్తున్న స్థానికులు, దర్శనానికి వచ్చిన భక్తులు చెట్లకిందనే వంటవార్పు చేసుకుంటున్నారు. వారికి ఈ దుర్వాసన రాకుండా పారిశుద్ధ్య పనులు చేసే బ్లీచింగ్ పౌడర్, పినాయిల్‌ను చల్లిస్తున్నారు. భక్తులు మంచిగా వెళ్ళేందుకు దోహదపడే చర్యలు చేపట్టారు.

**-నిర్లక్ష్యపు నీడలో ఇంచార్జ్ డీపీవో**

మేడారం ఏరియాలో పారిశుద్ధ్య పనుల విషయంలో ఇంచార్జ్ డీపీవో నిర్లక్ష్యపు నీడలో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంచార్జ్ బాధ్యతలు తీసుకున్నప్పటికి నుండి ఇప్పటి వరకు మేడారం పనులను గాలికి వదిలేశారని, ఇటువైపు కూడా కన్నెత్తి చూడట్లేదని అంటున్నారు. కలెక్టర్ అండ తోనే జిల్లా అధికారులు మహిళలు అయినందుకే మాకేమవుతుందని నిర్లక్ష్యపు దోరణిలో ఉన్నారన్న విమర్శలు వస్తున్నాయి. అభివృద్ధి పనులను పక్కన పెట్టి పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా మేడారం పారిశుద్ధ్య పనులపై శ్రద్ధ పెట్టి చేయించాలని భక్తులు కోరుతున్నారు. డీపీవో వెంకయ్య ఉన్నంతకాలం ఎప్పుడు పనులపై శ్రద్ధ చూపి గ్రామాల వారీగా సందర్శించేదని అన్నారు.



# జనగామ వార్త



## వైభవంగా బుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం



**చిల్పూర్, మార్చి9 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా వేంకటేశ్వరస్వామి వారకళ్యాణంగా నిర్వహించారు. ఈ కల్యాణాన్ని తిలకించేందుకు గాను భక్తులు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. అనంతరం అన్నదాతలు హైదరాబాద్ వాస్తవ్యులు పగడోజు లిఖిత్‌సాయి, మౌనిక, సుధాకర్‌చారి, సంధ్య దంపతులు కళ్యాణానికి హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ డైరెక్టర్ సగోజు శంకరలక్ష్మీ మోహన్‌చారి దంపతులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, రమేష్, వీరన్న, విశాల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## అగ్నిగుండాల ఘట్టంతో ముగిసిన సిద్దేశ్వరుని బ్రహ్మోత్సవాలు



**బచ్చన్నపేట, మార్చి9 ప్రభాతవార్త :**
మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గత నాలుగు రోజుల నుంచి నిత్య కార్యక్రమాలతో ఘనంగా అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం తెల్లవారుజామున ఆలయ ఈవోచిందం వంశీ, ఉత్సవ కమిటీ చైర్మన్ గాలికృషన, ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, అర్చక బృందం ఆధ్వర్యంలో అష్టదిక్పాలక పూజ, బలిహరణ, అగ్నిపూజ, పూజలు జరిపారు. ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ ఆధ్వర్యంలో శివనామ స్మరణతో అగ్నిగుండాలు తొక్కుతూ అగ్నిగుండ ప్రవేశం చేశారు. అగ్నిగుండాల ఘట్టంను తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. అనంతరం గెల్పు ఆశీర్వాదంతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## శివాలయంలో మహా అన్నదానం

**రఘునాథపల్లి, మార్చి9 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా శనివారం శ్రీరామలింగేశ్వరస్వామి శివాలయంలో ప్రధాన అర్చకులు తేజశర్మ ఆధ్వర్యంలో అన్నపూజ నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఓరుగంటి శంకర్ లింగం, లగిశెట్టి లింగయ్య, యాదగిరి, పోకల పోషనాథం, హరిప్రసాద్, రాసమల్ల రమేష్, గుడిపాటి రాజ్‌కుమార్, రాసమల్ల మధు, పెద్దగోని రాకేష్, మరికుక్కల రాజు, చెరుకు శ్రీనివాస్, పెద్దగోని భిక్షపతి తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా రాజకీయంగా రాణించేలా సహకరించేదే కాంగ్రెస్‌పార్టీ

### కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



**జనగామ టౌన్, మార్చి9 ప్రభాతవార్త :**
మహిళలు ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో రాణించేలా సహకరించేదే కాంగ్రెస్‌పార్టీ అని జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యాలయంలో జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో రాణించేలా సహకరించేదే కాంగ్రెస్‌పార్టీ అని అన్నారు. మహిళ అయిన ఇందిరగాంధీని దేశ ప్రధానిగా చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీ అని, ఒక మహిళ అయిన ప్రతిభ పాటిల్‌ను దేశ రాష్ట్రపతిగా చేసిన గొప్ప పార్టీ కాంగ్రెస్ అన్నారు. అలాగే మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర మాట్లాడుతూ దేశంలో మహిలలను ప్రోత్సహించిన పార్టీ కాంగ్రెస్ అని కొనియడారు. కార్యక్రమంలో కొమ్మూరి అరుణ, కొమ్మూరి దివ్య, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కోఆరినడనేటర్ నీలంపద్మ, మహిళా కాంగ్రెస్ ఇన్‌చార్జి పుష్పారెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగాల కల్యాణి, సుంకరి నిర్మల, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, పట్టణ మైనార్టీ అధ్యక్షురాలు సోషల్‌మీడియా కోఆర్డినేటర్ విజయలక్ష్మీ, మండల అధ్యక్షురాలు కాముని జయ, దేవులపల్లి భాగ్యలక్షీనమ, చొక్కారపు రమ, వేణువందన తదితరులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో బీజేపీ బూత్‌ఇన్‌చార్జిల సమావేశం



**చిల్పూర్, మార్చి9 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలకేంద్రంలో బీజేపీ కేంద్ర ఇన్‌చార్జి, బూత్ అధ్యక్షులు సమావేశంలో పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షులు గంటే ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 12న హైదరాబాద్‌లో విజయసంకల్ప సమ్మేళనం విజయవంతం చేయాలని కోరారు. ప్రతీ బూతు నుంచి ఐదుగురు సభ్యులు, జిల్లా, మండల, గ్రామవివిధ మోర్చా నాయకులు అందరు పాల్గొని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ శక్తికేంద్ర ఇన్‌చార్జి వెలిశాల శ్రీనివాస్, వెంకటాద్రిపేట శక్తికేంద్ర ఇన్‌చార్జి కందుకూరి రజనీకర్, బూత్ అధ్యక్షులు తోట రంజిత్, తోట శ్రీనివాస్, గుజ్జేటి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలిసంఘం కృతజ్ఞత పూర్వక సమావేశం



**తరిగొప్పుల, మార్చి9 ప్రభాతవార్త :**
పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు డాక్టర్ మచ్చ నిత్యానందం ఆధ్వర్యంలో శనివారం కృతజ్ఞతా పూర్వక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిత్యానందం మాట్లాడుతూ ఇటీవల కాలంలో బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా పద్మశాలి కులానికి చెందిన గాలికృష్ణకు పదవీ అప్పగించినందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని, భవిష్యత్‌లో ప్రభుత్వం పద్మశాలి వర్గానికి పెద్దపీట వేయాలని కోరుతూ పదవీబాధ్యతలు చేపట్టిన కృష్ణకు శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు గోరంతల వీరన్న, మచ్చ యాదయ్య, మాదాసు బిక్షపతి, తలకొక్కుల రవి, మచ్చ చిన్నయాదయ్య, అంకం ఆనందం, సత్తయ్య, సాంబార్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యుల ఎన్నిక

**దేవరుప్పుల, మార్చి9 ప్రభాతవార్త :**
పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే బ్రహ్మోత్సవాల నూతన ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఆ కమిటీకి సభ్యులుగా దేవరుప్పుల మండలం చౌడూరు గ్రామానికి చెందిన మండల ఎస్సీసెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజును, మండలకేంద్రంలోని బోడబండ తండాకు చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు భూక్య బుజ్జిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలియచేశారు. దేవరుప్పుల మండలపార్టీ పక్షాన ముఖ్యనాయకులు, యువజన నాయకులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## భారతీయ జనతాపార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం



**తరిగొప్పుల, మార్చి9 ప్రభాతవార్త :**
బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు ఆపై స్థాయి నాయకుల సమావేశాన్ని మండలంలోని స్థానిక శివాలయంలో శనివారం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా జనగామ బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా హాజరై మాట్లాడుతూ పాఈర్టకి బూత్ అధ్యక్షులు పట్టుకొమ్మలని బూత్ అధ్యక్షులు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్రమోడీ నేతృత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందించే అనేక సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియచేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అదేవిధంగా ఈనెల 12వ తేదీన హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే విజయసంకల్ప సమ్మేళనంకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షాఆ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు రామ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మాచారి, ఉపాధ్యక్షుడు కొన్నెరాజు, బూత్ అధ్యక్షుడు పోగుల ఎల్లయ్య, కందారపు బాలయ్య, భాషబోయిన సుధాకర్, జరుపుల లక్పతినాయక్, మూడావత్ రవినాయక్, పోతార బోయిన సంపత్, భూక్య శ్రీకాంత్‌నాయక్, యువమోర్చ నాయకలు పెద్దబోయిన రాజు, మండల నాయకులు జొన్నగోని రాజు, పలుచని చిరంజీవి, అంకం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి

**బచ్చన్నపేట, మార్చి9 ప్రభాతవార్త :**
గ్రామల్లో ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం మండల బృందం చిన్నరాంచర్ల తమ్మడపల్లి, పోచన్నపేటతోపాటు పలు గ్రామాలలో ఎండిపోయిన వరిపంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా విజేందర్ మాట్లాడుతూ మండలంలో 20వేల హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు ప్రధాన పంటలుగా ఉన్నాయని, ఎక్కువభ్భాగం బోర్లు వనయవసాయ బావుల ఆధారంగా పంటలు పండుతాయని వర్షాలు లేక బోర్లు బావుల కింద రైతులు సాగుచేస్తున్న వరిపొలాలు పొట్టదశలో, కంకిదశలో ఉన్నాయని ఇప్పటికే మూడుమీటర్ల లోతులో భూగర్భజలాలు అడుగంటి పోవడంవల్ల బోరుబావులు ఎండిపోతున్నాయన్నారు. మండలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, మూగజీవాలు అల్లాడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులను కుంటలను నింపాలని, తద్వారా భూగర్భజలాలు పెరిగి సాగుతాగు నీటికొరత నుంచి అరికట్టి ప్రజలను, రైతులను పంట పొలాలను కాపాడాలని కోరారు. ఇప్పటికే ఎండిపోయిన పంటలకు సంబంధిత అధికారులు సర్వే నిర్వహించి ఎకరాకు 50వేల రూపాయల పంటనష్టపరిహారం అందించి కరువునివారణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మినలాపురం ఎల్లయ్య, రామగళ్ల అశోక్, అన్నెబోయిన శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సుధాకర్,అన్నెబోయిన రాజు, బాలనర్సయ్య, నాగరాజు, కనకయ్య, స్వామి పాల్గొన్నారు.



# భారత విప్లవోద్యమంలో చిరస్మరణీయుడు రాయలరవన్న

నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త

భారత విప్లవోద్యమ చరిత్రలో చిరస్మరణీయుడు కామ్రేడ్ రాయల రవన్న అలియాస్ సుభాష్ చంద్రబోస్ అని, ప్రజలంతా విప్లవోద్యంలో భాగస్వాములై కామ్రేడ్ ఆశయాలను కొనసాగించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. శనివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రాయల రవన్న అలియాస్ సుభాష్ చంద్రబోస్ 8వ వర్ధంతి సభ అడ్డూరి రాజు అధ్యక్షతన నిర్వహించి రవన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ దేశంలో తాడిత, పీడిత, ఆదివాసీ, ప్రజల రాజ్యం తీసుకురావాలని విప్లవోద్యంలో 48 సంవత్సరాలుగా అజ్ఞాత దళనేతగా పనిచేస్తూ అనారోగ్యంతో ఎనిమిది సంవత్సరాల క్రితం అమరుడైనాడని గుర్తు చేశారు. దేశంలో పెట్టుబడి దారి భూస్వాముల దోపిడి పీడన అణచివేతల నుండి ప్రజలను విముక్తి చేయడానికి, ఆదివాసీలకు, భూమిపై హక్కు కల్పించడం కోసం అజ్ఞాతంలో ఉంటూ అనేక పోరాటాలు నిర్వహించిన వ్యక్తి రాయల సుభాష్‌చంద్రబోస్ అని, అడవి ఉద్యమాన్ని మైదాన ప్రాంత ఉద్యమాన్ని సమన్వయం చేస్తూ విప్లవోద్యమ నిర్మాణ అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన గొప్ప విప్లవ రథసారథని తెలిపారు. ప్రస్తుతం నరేంద్రమోడి ప్రభుత్వం 10 సంవత్సరాలుగా కుల మతోన్మాధ ఫాసిస్టు పాలనను కొనసాగించటం వలన ప్రజల స్వేచ్ఛ, పౌరుల ప్రజాస్వామిక హక్కులు, దేశ లౌకిక వ్యవస్థ ప్రమాదంలో పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజంతా రాయల రవన్న ఆశయ సాధనకై విప్లవోద్యమంలో క్రియాశీలక భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, మైదం పాణి, జవహర్లాల్, అడ్డూరి మనోహర్, సుధాకర్, జావిద్, రాజేందర్, భద్రాచారి, సలీం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట మండల కేంద్రంలో రాయల రవన్న 8 వర్ధంతి సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా చెన్నారావుపేట-నెక్కొండ సంయుక్త మండలా కార్యదర్శి అడ్డూరి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం పేద ప్రజల విముక్తి కోసం సమ సమాజమే లక్ష్యంగా 48 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపిన రాయల సుభాష్‌చంద్రబోస్ భారతవిప్లవోద్యమంలో నిత్యం చిరస్మీరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ మండల నాయకులు జవహర్‌లాల్, మనోహరచారి, రాజేందర్, శేఖర్, అల్లం నారాయణ, బాలు తదితరులు పాల్గొన్నారు.









# నేడు మెపా రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త

నేడు(ఆదివారం) హైదరాబాద్ కోటి దగ్గరలోని బీసీసీఈ భవన్‌లో ఉదయం 10గంటలకు (బీసీ భవన్)లో మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం యూనియన్ యొక్క రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరు అయి నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకొని ముదిరాజ్‌ల పటిష్టత కోసం పని చేయాలని నర్సంపేటలో మీడియా ప్రతినిధుల సమావేశంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ తెలిపారు. విద్య, ఉద్యోగ సాధికారత కోసం పనిచేస్తున్న మేపా రానున్న కాలంలో ముదిరాజ్ రిజర్వేషన్ కోసం ఐక్య కార్యచరణ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ పెండ్యాల యాదగిరిముదిరాజ్, పిట్టల కుమార్, నగేష్, పెండ్యాల మధు, అశోక్, దుగ్గొండి ప్రెసిడెంట్ శోబన్, నెక్కొండ అధ్యక్షులు రమేష్, దుగ్గొండి ప్రధాన కార్యదర్శి మోహన్, చెన్నారావుపేట అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఒరుగంటి కుమారస్వామి పాల్గొన్నారు.

# మహిళా సమానత్వ సాధనకై పోరాడుదాం

## సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి

నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త

మహిళలపై జరుగుతున్న దాడులు,హత్యలు,అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళ సమానత్వ సాధనకై పోరాడుదాం అని సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి అన్నారు.నర్సంపేట పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనా సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి పాల్గొని మాట్లాడుతూ పని గంటల తగ్గింపు కోసం,సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతలు, మహిళలు విరోచితంగా పోరాడి కాలిచివేతకు గురై వీరనారీమణులు బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు, హత్యలు,ఆత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే



శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని ఈ రోజు అంత అంతర్జాతీయ మహిళా ఉద్యామాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలిచిందని అన్నారు.ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమరులు అని అన్నారు.భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతిని సహాయం చేసింది మార్చి 8 అని అన్నారు.

ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం,వారికి ఉన్న చట్టాల అమలుకోసం,వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, బి లక్ష్మి, యాకలక్ష్మి, సీఐటియూ జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్, కందికొండ రాజు, డివైఎఫ్ఐ నాయకులు కలకోట అనిల్, విలియంకేరి తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



దుగ్గొండి, మార్చి 9, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని స్పర్క్ టెక్నో పాఠశాల డైరెక్టర్ రవీందర్ అన్నారు. మండల కేంద్రం స్పర్క్ పాఠశాలలో శనివారం వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం శ్రమించలన్నారు. అనంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెళ్లి పాఠాలు బోధిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు సుదర్శన్, స్వామి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# మాధన్నపేట చెరువులోకి గోదావరి జలాలను తరలించాలి




నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త

నర్సంపేట మండలంలోని మాధన్నపేట పెద్ద చెరువులోకి గోదావరి జలాలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంసిపిఐయు జిల్లా కమిటీ సభ్యులు కొత్తకొండ రాజమౌళి, రైతు సంఘం జిల్లా నాయకులు కేశెట్టి సదానందం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మాధన్నపేట పెద్ద చెరువు కింద,పెద్ద కాలువ తైబందీ సుమారు 900 ఎకరాలు పంటకు నీరు అందించడానికి తైబందీ ఖరారు అయిందని,దాంతో రైతులు నాట్లు వేశారని అన్నారు.కానీ ఇప్పుడు తీరా చూస్తే మాధన్నపేట పెద్ద చెరువులో నీరు రోజు రోజుకు అడుగంటుతున్నదని, మరికొద్ది రోజుల్లోనే పెద్ద తూముకు నీరు అందే అవకాశం లేదని,ఈ పరిస్థితి ఇలాగే కోనసాగితే రానున్న రోజుల్లో ఎండలు తీవ్రమై పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు.రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ఇప్పటికే రైతులు అప్పులు తెచ్చి దాదాపు 80శాతం పెట్టుబడి పెట్టారని,నది జలాలు చెరువులోకి రాకుంటే పంటలు ఎండిపోతే రైతులు తీవ్ర నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ యూపి,నది జలాలను చెరువులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు, రైతు సంఘం ప్రజాసంఘాల నాయకులు అనుమాల రమేష్, కలకోట్ల యాదగిరి, మార్త నాగరాజు, సుధా, రాజేందర్, కేశెట్టి శ్రీనివాస్, సాంబయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సదస్సును విజయవంతం చేయండి

నెక్కొండ, మార్చి 9, ప్రభాతవార్త

మార్చి 12వ తేదిన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10గంటలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సదస్సు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.చీమ.శ్రీనివాస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు.శ్రీమతి పోతు జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని, నెక్కొండ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల శాఖ అధ్యక్షులు కొత్త సంపత్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర మండల మంత్రివర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాలలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తింపు కార్డులు మంజరు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి పెన్షన్ ప్రవేశపెట్టాలన్నారు. బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో జరిగిన తెలంగాణ



ఉద్యమాలు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉన్నది. అదే తరహాలో నెక్కొండ మండలం నుండి తెలంగాణ ఉద్యమకారులు హైదరాబాద్‌లో జరిగే ఉద్యమకారుల సదస్సును అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాసి యాకయ్య, కత్తుల సదానందం రాచకొండ యాదగిరి, డా.అల్లి యాదగిరి, పరకాల బిక్షపతి పాల్గొన్నారు.

# మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, మార్చి 9, ప్రభాతవార్త

మండలంలోని ఝల్లీ గ్రామంలో బాధిత కుటుంబానికి మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు.గ్రామానికి చెందిన రహీమ్ పాషా అనే యువకుడు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ మేరకు ముబారాక్ మైనారిటీ యూత్ వారి కుటుంబానికి 30వేలు ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మొహమ్మద్ నజీమొద్దిన్, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, కార్యదర్శి మైసుభన్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం



**చిట్యాల, మార్చి 9, ప్రభాతవార్త**

మండలంలోని గద్దెముత్తారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి రత్నం నరేష్‌కు ప్రజాప్రతనిధులు సహకారం అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన నరేషఖ బీటెక్ పూర్తి చేశాడు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన తాసీల్దార్..



**చిట్యాల, మార్చి 9, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును తాసీల్దార్ ఎండి ఖాజా మెహినోద్దిన్ శనివారం మార్యదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తాసీల్దార్ మర్యాద పూర్వకంగా కలిశారు. వారివెంట ఆర్ఐ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రావణ్ కుమార్



**చిట్యాల, మార్చి 9, ప్రభాతవార్త**

చిట్యాల ఎస్ఐగా శ్రవణ్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై రమేష్ బదిలీపై వెల్లినట్లు తెలిపారు. జిల్లాకేంద్రంలో సిపిఎస్‌లో పనిచేసిన ఎస్ఐ శ్రవణ్ కుమార్‌నే చిట్లాయ ఎస్ఐగా నియమించడంతో ఈమేరకు వారు బాధ్యతలు చేపట్టారు.

## పత్తినాయక్‌తండాలో నారిశక్తి ప్రోగ్రాం




**నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త**

నెహ్రూ యువ కేంద్రీయ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ చింతాల అన్వేష్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళాల దినోత్సవం సందర్భంగా నారి శక్తి ప్రోగ్రాం చెన్నారావుపేట మండలంలోని పత్తినాయక్‌తండాలో నారీశక్తి కార్యక్రమంను నెహ్రూ యువ కేంద్ర యూత్ కోఆర్డినేటర్ జాటోతు వినోద్ నిర్వహిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుతారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపునిస్తోందని, ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. ఈ నారీ శక్తి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బీవీ ఉన్న మహిళలతో 1కే రన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బానోతు మోహన్, శ్రీనివాస్, జాటోతు వెంకన్న, నాగరాజు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల కార్యదర్శిని మార్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



**నర్సంపేట,మార్చి 9, ప్రభాతవార్త**

మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల కార్యదర్శి మల్లయ్య బట్టు మార్చినందుకు ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ పక్షాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై జిల్లా అధికారులతో పాటు గురుకులాల కార్యదర్శి సైతం భోజనం అందించడం లేదు అని, మొన్న గురుకుల్ బోర్డు రాష్ట్ర అధికారుల నిర్లక్ష్యం వలన అర్హత సాధించి ఉద్యోగ అవకాశాలు కోల్పోయినరని డిసెంబర్ 16తారీఖు మరియు మార్చి 6,2024 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ట్విట్టర్ ద్వారా సమస్యలు తెలియపరచడం అట్టి సమస్యపై స్పందించి శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే గురుకులాల కార్యదర్శిగా మల్లయ్య బట్టు బదిలీ చేస్తూ నూతన మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల కళాశాల కార్యదర్శిగా సైదులు(ఐఎఫ్ఎస్) నియమించినందుకు ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన మరియు జిల్లా కమిటీ పక్షాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్, సాయి,బన్నీ, సాయి,అరుణ్, ప్రసాద్, రఘు, శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## ఎల్లయ్యగూడెంలో వీరబ్రహ్మేంద్రస్వామి బుర్రకథ వేడుకలు



**చెన్నారావుపేట, మార్చి 9, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల బుర్రకథ శివ కళ్యాణం వేడుకలు జరిపినారు. ఇది కథ నాయకులు కంటాయపాలెం గ్రామ వాసులు రామన్న గౌడ్ వారి మిత్ర బృందము ఎల్లయ్యగూడెం గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మంచోజు పెద్ద వెంకన్న సారుకోళ్ల పెద్దమనిషి మంచోజు శ్రీమన్నారాయణ కుల బాంధవులు విశ్వబ్రాహ్మణులు కంచారి చేపట్టిన వేడుకలకు పలువురు తరలివచ్చి ఆసక్తిగా తిలకించారు. బంగారం పని వారి సమక్షంలో ఇట్టి కార్యక్రమానికి గ్రామములో ఉన్న అన్ని సబ్బండకులాలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని మంగళహారతులతో ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణము శివ కళ్యాణం జరిపినారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇది కళ్యాణంలో పాల్గొన్న మంచోజు మహేశ్వరి భిక్షపతి దంపతులు మరియు మంచోజు సుజాత వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని పురోహితులు శ్రీ ఆలేటి వెంకటేశ్వర్లు సమక్షంలో ఇట్టి కళ్యాణ మహోత్సవము ఘనంగా నిర్వహించారు.

## సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09 :**

ఈ నెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మణుగూరుకు వస్తున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ పరిశీ లించారు. ఆయన శనివారం మణుగూరు ప్రజాదీవెన సభ ప్రాంగణాన్ని, హెలీప్యాడ్‌ను, పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి పరిశీలించి స్థానిక పోలీసు అధికారులకు భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన దృష్ట్యా భద్రతా ఏర్పాట్లు పరిష్టంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్లబయ్యారం సీఐలు సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ సచిన్‌కు కేటాయించాలి

### నేతకాని సంఘం రాష్ట్ర యూత్ నాయకులు బౌతు విజయ్‌కుమార్

**భూపాలపల్లి రూరల్, మార్చి 9 ప్రభాతవార్త:**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ టికెట్ గోమాస సచిన్‌కు కేటాయించాలని నేతకాని సంఘం రాష్ట్ర యూత్ నాయకులు బౌతు విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారునిగా విద్యార్థులందరిని ఏకం చేశారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం బహుజన జాతులను ఏకం చేసి తన వంతు పాత్ర పోషించారన్నారు. కరోనా కష్టకాలంలో సైతం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేశారని కొనియాడారు. మరోవైపు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో సుమారు మూడు లక్షల పైన నేతకాని కులస్థులకు ఓటు బ్యాంకు ఉందని తెలిపారు. ఈ క్రమంలో నేతకాని సామాజిక వర్గానికి చెందిన గోమాస సచిన్‌కు టికెట్టు కేటాయిస్తే గెలుపు సునాయసనం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయములో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబులు చొరువ చూపాలని ఆయన కోరారు.

## ఇచ్చిన హామీలను అమలు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**చెన్నారావుపేట, మార్చి 9, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో జీరో కరెంటు బిల్లును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తుందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో మన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పెద్దలు దొంతి మాధవరెడ్డి నిధులు కేటాయించి పనులు చేయిస్తున్నారని ఆయన అన్నారు. మరికొన్ని రోజుల్లో గృహలక్ష్మి పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కార్యచరణ మొదలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ బండి హరీష్, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, మాజీ ఉపసర్పంచ్ ఊరుకొండ లింగస్వామి, మాజీ వార్డు సభ్యులు దయ్యాల లింగమూర్తి, మురారి లలితశంకర్, చీర అశోక్, మేడి హైమ, సుధాకర్, అమీనాబాద్ సొసైటి డైరెక్టర్ మల్లాడి వీరారెడ్డి, పత్తినాయక్‌తండా గ్రామ అధ్యక్షులు బానోతు రవికుమార్ పాల్గొన్నారు.

## యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09 :**

యంత్ర సామర్థ్యాన్ని, పనిగంటలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీతను వందశాతం సాధించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. తొలుత ఆయన ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో కలిసి మణుగూరు ఓసీ, పీకేఓసీ-2, పీకేఓసీ-4 గనులను సందర్శించి వ్యూపాయింట్‌ల ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తిలో కీలకపాత్ర పోషించే యంత్రాలను ముందస్తు మరమ్మత్తులు చేయడం ద్వారా వాటి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవచ్చునన్నారు. దుమ్ముదూళి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వి.కృష్ణయ్య, కేవీ.రావు, డీవీఎస్ సూర్యనారాయణరాజు, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, రాంబాబు, వీరభద్రుడు, రవీందర్, డి.శ్రీనివాస్, షబ్బీరుద్దీన్, సీహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుమందు వాడకంపై ర్యాలీ



భీమదేవరపల్లి ప్రభాతవార్త:

మండల పరిధిలోని గ్రామాలలో పురుగుమందు వాడకంపై అవగాహన ర్యాలీ రైతులు చేయడం జరిగింది. శనివారం డబ్ల్యూడబ్ల్యూఎఫ్ నవ క్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. అసిస్టెంట్ పి.యు.మేనేజర్ రామారావు, రైతులు ర్యాలీ చేసిన అనంతరం అవంగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ.. రైతులు పంటలపై పురుగుమందులు వాడేటప్పుడు రక్షణ దుస్తులు అయిన ముఖానికి మూసుకు, తలకు హెల్మెట్, శరీరాన్ని పూర్తిగా కప్పించే దుస్తులు, కళ్ళకి అద్దాలు, చేతులకు గ్లౌజులు, కాళ్లకు బూట్లు వేసుకొని స్ప్రే చేయాలని రెండు, మూడు రకాల మందులు ఒకేసారి పంటలపై కొట్టరాదని, మార్కెట్‌లో కాంబినేషన్ రూపంలో పెస్టిసైడ్స్ దొరకడం జరుగుతుందని తెలిపారు. రైతులు పురుగుమందులు వాడేటప్పుడు రక్షణ తగు జాగ్రత్తలు తీసుకెళ్తుంటే క్యాన్సర్ సంబంధిత శ్వాసకోశ చర్మ వ్యాధులకు గురి అవుతారని అవగాహన కల్పించడం జరిగింది. బాల కార్మికులతో ప్రమాదకరమైన పనులు చేయించకూడదని, 18 సంవత్సరాలు నిండిన వారు పనులు చేయాలని అన్నారు. రైతులు ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా కాపాడాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలైన రమేష్, సాయి కిరణ్, తిరుపతి, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్, సోని, మమతా, రజిత, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ ఉమెన్ వింగ్ ఉమ్మడి జిల్లా చైర్మన్‌గా గుగులోత్ కమలమ్మ

శాలువాతో సత్కరించిన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పి.సంపత్‌కుమార్




ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో నేషనల్ ఉమెన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి జిల్లా ఉమెన్స్ వింగ్ చైర్మన్ గుగులోత్ కమలమ్మ మాట్లాడుతూ.. వరంగల్ ఉమ్మడి జిల్లా హ్యూమన్ రైట్స్ మహిళా విభాగంలో నాకు ప్రత్యేకంగా బాధ్యతలు అప్పజెప్పినందుకు నా పై నాయకులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మహిళా విభాగం కోసం బాధ్యతగా పనిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు. అలాగే హనుమకొండలో మహిళా దినోత్సవం రోజున మహిళలకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్‌హెచ్‌ఆర్‌సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పి.సంపత్‌కుమార్, స్టేట్ చైర్మన్ ఐలినేని శ్రీనివాస్, వరంగల్ డివిజన్ చైర్మన్ బుర్ర రమేష్‌ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళాలకు పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాలతో కప్పి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ చైర్మన్ కార్యవర్గ సభ్యులు హన్మకొండ జిల్లా చైర్మన్ ఎం.ఎ.అసిఫ్, ఆర్‌టిఐ ఆక్టివిస్ట్ కాగితాల నాగరాజు, హెడ్‌మాస్టర్ లక్కీ సమ్మయ్య, బైరి రాణి, భాగ్యమ్మ, లలిత, మేరీ, శ్రీమతి, రేణుక, సరిత తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

జనగామ టౌన్, మార్చి9 ప్రభాతవార్త :

జనగామ పట్టణ ప్రాంతాలలో అంతటా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జనగామ విద్యుత్‌శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలోపేర్కొన్నారు. ఈనెల 10(ఆదివారం) సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేయాల్సి ఉన్న కారణంగా ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు విద్యుత్‌శాఖ సిబ్బందితో సహకరించాలని పేర్కొన్నారు.

# ఆదిత్య డిజి పాఠశాలలో ఫేర్ వెల్ సంబరాలు

మిస్ ఇండియా గేట్ ఆప్‌లో అలరించిన అద్వైత కాందారి



హసన్ పర్తి ప్రభాతవార్త:

హసన్ పర్తి మండల కేంద్రంలోని ఆదత్య డిజి హై స్కూల్‌లో ఫేర్ డే సంబరాలు మిన్నంటాయి. ఆదిత్య డిజి హై స్కూల్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన, కరస్పాండెంట్ రాజిరెడ్డిల సమక్షంలో ఫేర్‌వెల్ డే సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా కాకతీయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రొఫెసర్ శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు కార్యక్రమాలలో గాంధీగా, లయార్‌గా, సమ్మక్క సారక్క, ఉపాధ్యాయులుగా, సైనికులుగా, అన్నదాతలు లాంటి కార్యక్రమాలతో పాటు నృత్యప్రదర్శనను ప్రదర్శించగా వాటిని తిలకించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం జ్యోతి, రమ్య, నజీం, వసుమతి, రోజీ, లావణ్య, సంధ్య, హరి, రజినీ, తిరుపతమ్మ, రాధ, జ్ఞానేశ్వర్, నాన్ టీచింగ్ స్టాఫ్ అనిల్, నరేష్, బషీర్ అహ్మద్, అఖిల్, రాజు, సందీప్, నాగరాజు, శివకుమార్, రాములు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం



లింగాలఘణపురం, మార్చి9 ప్రభాతవార్త :

శివరాత్రి పండుగను పురస్కరించుకుని శనివారం త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక భువనగిరి కమిటీ, జనగామ కమిటీ, చేర్యాల కమిటీ తొర్రూరు కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం వనపర్తి గ్రామంలో త్రైతసిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రాంథాల ప్రచారం, శివరాత్రి పండుగపై ప్రచారం చేశారు. శివలింగంపైన ఉన్న మూడు విభూతిరేఖలు జీవాత్మ, ఆత్మ పరమాత్మలకు గుర్తు అని, ఆత్మను ఆరాధిస్తే జీవుడు మోక్షం పొందుతాడని, అందుకే మధ్యలో ఉండే విభూతిరేఖకు ఎర్రని బొట్టుపెడుతారు. మూడు ఆత్మల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికంలో ముఖ్యమైన విషయం శివరాత్రి జాగరణ అంటే మాయపట్ల జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానంను తెలియచేయడం అని అర్థం. అందుకే శివరాత్రిని మోక్షరాత్రి అని అంటారని తెలిపారు. కావున అందరు మోక్షం పొందాలనేదే శివరాత్రి పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక భువనగిరి కమిటీ, జనగామ కమిటీ, చేరానయల కమిటీ, తొర్రూరు కమిటీ సభ్యులు దేవేందర్, పంచాక్షరీ, రామరాజు, సాయిరాజ్, అశోక్, ఉపేందర్, లింగస్వామి, పార్తివాతేజ్, శంకర్, లత, ధనలక్ష్మీ, కవిత, లావణ్య, జయమ్మ, సక్కుబాయ్, రాణి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీలో పలువురి చేరిక

దేవరుప్పుల, మార్చి9 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలం పెద్దమదూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ తదితర పార్టీలకు చెందిన పలువురు నాయకులు శనివారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, గ్రామశాఖ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం, సీనియర్ నాయకుడు రుద్రోజు భాస్కర్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి కాంగ్రెస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో చేరిన అందరూ కొత్త, పాత అనే తేడా లేకుండా అందరికి తగిన గౌరవం ఉంటుందని, రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గెలుపుకై ప్రతీ ఒక్క కార్యకర్త పాటుపడాలని కోరారు. పార్టీలో చేరిన వారు మాజీ వైసీపీ మండల అధ్యక్షుడు గొడిగాల చిన్నసోమయ్య, మాజీ ఎంపీటీసీ ఆకునూరి చిన్న ఎల్లయ్య, వార్డుసభ్యుడు గొడిశాల వెంకన్న, జోగు యాదగిరి, పానుగంటి సోమయ్య, అలువాల రమేష్, కర్రె కిష్టయ్య, కర్రె సోమయ్య, కర్రె మల్లయ్య, కర్రె బీరయ్య,



పెండ్యాల సత్యనారాయణ, సంపంగి యాదగిరి, పానుగంటి యాదగిరి, అంబాల పరుశరాములు, చెరిపల్లి పరుశరాములు, మొనిగె పెద్దాపురం, గోకారపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కార్య కర్తలు సైనికుల్లా పని చేయ్యాలి

–నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మరెడ్డి



ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 12న హైదరాబాదుకు వస్తున్న సందర్భంగా శనివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి ఆధ్వర్యంలో మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి బీజేపీ కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బీజేవైఎం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, మండల పార్టీ నాయకులు శ్రీవర్ధన్, కిష్టయ్య, మధుకర్, వెంకటేష్, రాజు, శ్రీకాంత్, మధు, కోటి, శ్రీనివాస్, వెంకట్, శ్రీనివాస్, వెంకటేష్, రమణాచారి, రగొత్తం రెడ్డి, తిరుపతి, శంకర్, నాగరాజు, శ్యాం సింగ్, రమేష్, మధు, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# 21 శాతం ఫిట్మెంట్ ఇచ్చి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

–ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్

ప్రభాతవార్త–బాలసముద్రం: తెలంగాణ ఆర్టీసి కార్మికులకు 21 శాతం ఫిట్మెంట్ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈ.వెంకన్న అన్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీని గెలుపించుకున్న తరువాత 21 శాతం ఫిట్మెంట్ ఆర్టీసి కార్మికులకు 2017 వేతన సవరణ ఏకపక్షంగా జరపడం అత్యంత దురదృష్టకరమని వారు అన్నారు. 75 సంవత్సరాల ఆర్టీసి చరిత్రలో యూనియన్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వం, యాజమాన్యం కుమ్మక్కై కార్మికులకు ద్రోహం చేసిందని వారు విమర్శించారు. ప్రభుత్వోద్యోగులకు 2018 వేతన సవరణ జరుపుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 30 శాతం ఇచ్చిందని, 2017 ఆర్టీసి కార్మికుల వేతన సవరణకు బిఆర్ఎస్ ప్రభుత్వం 16 శాతం ఇంటీరియం రిలీఫ్ కింద కార్మికులకు అమలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 5 శాతం ఫిట్మెంట్ కలిపి 21 శాతం ఇవ్వటం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేస్తూ ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్, ప్రభుత్వం ఇచ్చిన టాస్కును పూర్తి చేస్తున్న ఆర్టీసి సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల కంటే 9 శాతం ఫిట్మెంట్ తక్కువగా ఇవ్వటమేమిటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వోద్యోగుల కంటే ఆర్టీసి ఉద్యోగులు ఇంతకుముందే 19 శాతం ఫిట్మెంట్ వెనకబడి ఉన్నారని, ఇప్పుడు 9 శాతం తకుకవ ఇవ్వటం వల్ల ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల కంటే ఆర్టీసి కార్మికుల వేతనాలు అత్యంత దిగువ స్థాయిలో ఉంటాయని వారు అన్నారు. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ గత ప్రభుత్వం చేపట్టడం వలన ఆర్టీసి కార్మికులను కూడా ప్రభుత్వోద్యోగులుగా భావిస్తూ 30 శాతం ఫిట్మెంట్తో వేతన సవరణ జరపాలని వారు డిమాండ్ చేశారు.

# పీఆర్సీ ప్రకటించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ప్రభాతవార్త–బాలసముద్రం: 2017 సంవత్సరానికి సంబంధించిన పీఆర్సీ 21 శాతం ఆర్టీసీ ఉద్యోగులకు ఇస్తూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బస్‌భవన్‌లో ప్రకటించడం పట్ల ఐఎన్‌టియూసీ–ఎస్‌డబ్ల్యూయూ రాష్ట్ర సెక్రటరి జనరల్ కే.హనుమంతు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విన్నవిస్తూ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విడిపోయిన ఏపీఎస్ఆర్టీసి ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం 2017కు సంబంధించిన పీఆర్సీ 25 శాతం ఇచ్చారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు కూడా ఏపీ మాదిరిగా 25 శాతం టీఎస్ఆర్టీసి ఉద్యోగులకు ఇచ్చే విధంగా పున:పరిశీలించవలసిందిగా వారు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. అదేవిధంగా 2021 పీఆర్సీతో పాటు ఆర్టీసి ప్రభుత్వం విలీనం అపాయింటెంట్ డేట్‌ను కూడా ప్రకటిస్తే ఆర్టీసి ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని ఆయన అన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

నెల్లికుదురు, మార్చి 9, (ప్రభాతవార్త



మహిళలు శాస్త్ర,సాంకేతిక,విద్య,రాజకీయ,వైజ్ఞానికి ఇలా అన్ని రంగాల్లో ముందుండాలని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మయూరి మండల సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను నిర్వహించారు.మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మ హిళలకు రన్నింగ్,పాటలు,డ్యాన్సు,చెమ్మా పోటీల వంటి ఆటలను నిర వ్వహించారు.అనంత రం మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిపి మాధవినవీన్‌రావు మాట్లాడుతూ......మహిళలు రాజకీయంగా చైతన్యం కావాలని,ప్రతి ఇంట్లో చదువుకున్న మహిళలు ఉంటే ఆఇల్లు



చైతన్యవంతం అవుతుంద,తద్వార కుటుంబం ఆర్దికంగా బలోపేతం అవుతుందన్నారు.అందుకే మహిళలు విద్యపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనపర్చిన మహిళలకు బహుమతులు,శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం,సిసిలు,విఓఏలు,అంగన్‌వాడీ టీచర్లు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడురులో......

చిన్నగూడురు : మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఉమెన్‌హెల్ట్ సెంట్రల్ గవర్నమెంట్ నినాదంతో మహిళలకు పరుగు పోటీలను ఏర్పాటు చేశారు. అనంతరం ఎంపిపి పద్మవెంకట్‌రెడ్డిని సన్మానించారు.పోటీల్లో విజేతలైన విజేతలకు బహుమతులను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి : డిఈఓ

మహబూబాబాద్,మార్చి 9, (ప్రభాతవార్త



విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికయుతంగా సంసిద్దులు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం మాధాపురం జడ్పిఎస్‌ఎస్ పాఠశాలను సందర్శించి,10వ తరగతి విద్యార్థులకు వివిధ పరీక్షల్లో వచ్చిన మార్కులను విశ్లేషించి,100శాతం ఉత్తమ గ్రేడ్‌తో ఉత్తీర్ణతకై లక్ష్యం మేరకు చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్‌ఎం సంకా బద్రీనారాయణ,ఉపాధ్యాయులు స్నేహలత, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి అభ్యర్థిగా బలరాంనాయక్‌ను ప్రకటించడం హార్షనీయం


నెల్లికుదురు,మార్చి 9, (ప్రభాతవార్త

మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం మాజీ కేంద్రమంత్రి,సౌమ్యుడు,మృదుస్వభావి పోరిక బలరాం నాయక్‌ను ప్రకటించడం హర్షనీయమని మాజీ జడ్పిటిసి ఎచ్ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం బలరాంనాయక్‌ను ఎంపి అభ్యర్థిగా ప్రకటించడంతో హైద్రాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాధపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,గద్దం అరుణ్‌కుమార్,మండల వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతలోపంతో పగులుతున్న సిసిరోడ్డు

ఇనుగుర్తి,మార్చి 9, (ప్రభాతవార్త



మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఇటీవల ప్రారంభించిన ఎన్ఆర్ఈజిఎస్ రోడ్లను నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తూ..తూ మంత్రంగా వేయడంతో రోడ్డు వేసిన వారం రోజులకే పగుళ్ళతో బీట లుబారుత న్నాయని,రోడ్డు వేసేటప్పుడు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈలాంటి సమస్యలు వస్తున్నాయ ని,బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని ఇప్పటికైనా నాణ్యమైన రోడ్లు వేసెలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరాం మున్సిపల్ చైర్మన్

తొర్రూరు,మార్చి 09,(ప్రభాతవార్త

పట్టణ అభివృద్ధి,ప్రజల ఆకాంక్ష మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని పార్టీ మారడంపై విమర్శించే అర్హత జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్‌కు లేదని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు.శనివారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తో కలిసి చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందుఇచ ఇచన 6 గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న క్రమంలో పట్టణంలో 60 కోట్ల



అభివృద్ధి పనులు పూర్తిచేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలవడంతో పనులు పూర్తి చేయడానికి ప్రజలకు ఇచ్చిన హామీ నేరవేర్చడానికే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.మున్సిపల్ చైర్మన్‌గా పట్టణ ప్రజలకు అనేక అభివృద్ధి పనులపై హామీలు ఇవ్వడం జరిగిందని,ఆ హామీలు పూర్తి చేయడానికి కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని తెలిపారు.పదవులను అడ్డుపెట్టుకొని కమిషన్ల పేరుతో ఎవరు ఆర్థికంగా ఎదిగారో ప్రజలు గమనిస్తున్నారన్నారు.రాజకీయంగా ఎవర్ని బొంద పెట్టాలో ప్రజలకు తెలుసన్నారు.ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చామని ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ మారడం జరిగిందన్నారు.పార్టీకి,పదవులకు రాజీనామా చేయమనే అర్హత ఎవరికీ లేదని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,గంజి ప్రసాద్ రెడ్డి,బచ్చలి లక్ష్మణ్,ముదసాని సురేష్,ధర్మారపు మహేందర్,జలగం వెంకన్న,బానోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలాల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

ములుగు, మార్చి 9, (ప్రభాతవార్త

: పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 12న ములుగు, వెంకటాపూర్ మండలాల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు బిఆ ర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్ష ులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తెలిపారు. ఈ సమావేశానికి బి ఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరవుతారని



ఆయన పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుపై సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ములుగు, వెంకటాపూర్ మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మండల పార్టీ కమిటీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, చైర్మన్లు, అనుబంధ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు విధిగా హాజరై విజయవంతం చేయాలని లక్ష్మణ్ బాబు పిలుపునిచారు.

## మహిళలకు ఘనంగా సన్మానం

గుండాల (ప్రభాతవార్త:

మండలంలోని వెల్మజాల గ్రామంలో శనివారం మహిళా పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.రాజు పాల్గొని, మాట్లాడుతూ.. మహిళలు ఉన్నత



చదువులు చదివి అన్ని రంగాలలో ముందుంటున్నారని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘ బంధం మహిళలకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త నీరటి పురుషోత్తం, సంఘ బంధం అధ్యక్షురాలు కొడారి మాధవి, జోలం ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్ బిల్లా సువర్ణ, ఆశ వర్కర్లు మంజుల, రేణుక, ఏవో ఏ.జయమ్మ, జ్యోతి, రజినీ, సుశీల, పద్మా, సరస్వతి, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో నాటిక పోటీలు

తొర్రూరు,మార్చి 09,(ప్రభాతవార్త,

తొర్రూరు చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆహ్వానిత నాటిక పోటీలు,ప్రదర్శనలు జరుగుతాయని అధ్యక్ష కార్యదర్శులు మున్నూరి ఉమ,సుంకరనేని పినాకపాణిలు తెలిపారు.శనివారం సాయంత్రం స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన చైతన్య కళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా జాతీయ స్థాయి తెలుగు ఆహ్వానిత నాటక పోటీలు ఈ నెల 11వ తేదీ నుండి 15వ తేది వరకు మున్సిపాలిటీలోని గరుగు బావి వీధిలో గల చైతన్య కళా సమాఖ్య వేదికలో నిర్వహిస్తున్నామని, పోటీలను స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడతాయని తెలిపారు.ఈ నాటిక పోటీలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని పేరొందిన రంగస్థలం కళాకారులు పాల్గొంటున్నారని సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ జినుగ సురేందర్ రెడ్డి అసోసియేట్ ప్రెసిడెంట్,మంగళపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయం

*గూడూరు, మార్చి 9, ప్రభాతవార్త*



త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌పార్టీకే బ్రహ్మరథం పడతారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు అన్నారు. గూడూరులో శనివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగనే ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వేగవంతంగా అమలు చేసిందని, దాని వల్ల అన్ని వర్గాలు లబ్ది పొందుతున్నాయన్నారు. కాంగ్రెస్‌పార్టీ పనితీరు పట్ల ప్రజలు ఆనందంగా ఉన్నారని, పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కే పట్టం కడతారని అన్నారు. అదేవిధంగా మానుకోట నియోజకవర్గంలో ఎమ్మెల్యే మురళీనాయక్ నేతృత్వంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. మండలంలో తాజాగా సిసి రోడ్ల నిర్మాణం కొరకు రూ.3.40 కోట్లు, గోవిందాపురంలో ఆర్‌అండ్‌బి రోడ్డుపై కాజ్‌వే నిర్మాణానికి రూ.50 లక్షలు, దేవాలయాల అభివృద్ధి కొరకు కూ.60 లక్షలు మంజూరు చేసారన్నారు. రూ.22 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు కూడా మంజూరయ్యాయన్నారు. వివిధ గ్రామాల్లో అసంపూర్తి నిర్మాణంతో ఉన్న పంచాయతి భవనాలను పూర్తి చేసేందుకు కూడా నిధులు విడుదల చేస్తున్నారన్నారు. మండలంలో మరింత అభివృద్ధికి నిధులు కేటాయించాలని, అందుకొరకు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా, మండల నాయకులు ఎం రమేష్‌చందర్‌రెడ్డి, ఎం ప్రదీప్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, వాంకుడోతు కొమ్మాలు, చంటి స్వామి, ఎడ్ల నరేష్‌రెడ్డి, అర్రెం వీరస్వామి, ఎండి రసూల్, యాకయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎన్‌వైసి ఆధ్వర్యంలో నారీ శక్తి ఫిట్‌నెస్ రన్

*గూడూరు, మార్చి 9, ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో నారీ శక్తి ఫిట్‌నెస్ రన్ నిర్వహించారు. ఈ ఫిట్‌నెస్ రన్‌లో గ్రామానికి చెందిన స్వర్ణభారతి గ్రామైక్యసంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామ మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొన్న మహిళల్లో సావిత్రి ప్రథమ, చిలకమ్మ ద్వితీయ, స్రవంతి తృతీయ స్థానాల్లో నిలిచారు. కాగా ఎన్‌వైసి ఆధ్వర్యంలో వారికి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రవీందర్, సిసి ఐలయ్య, విఓఎ శారద, విఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు అధైర్యపడవద్దు అండగా ఉంటాం

### మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన

### బిఆర్‌ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు

*మంగపేట మార్చి9, ప్రభాతవార్త*




మంగపేట మండలంలో బీఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు విస్తృతంగా పర్యటించారు. బాదితులకు పరామర్శ, శుభకార్యాలకు హాజరు, బాదితులకు ఆర్థిక సహాయం చేసి కార్యకర్తల్లో జోష్‌నింపి బాదితులకు మనోధైర్యాన్ని నింపారు.మంగపేట మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పటీసీ సభ్యులు శిద్దంశెట్టి వైకుంఠం తల్లి జయలక్ష్మి ఇటీవలె మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు బీఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు పరామర్శించారు. అదే విధంగా మండలంలోని శనగకుంటకు చెందిన పెద్దల దేవేందర్‌కు చెందిన ఇల్లు విధ్యుత్ షాట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా కాలిపోవడం వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని చెప్పారు. అతనికి రూపాయలు 10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే విధంగా ఇటీవలె గుండె ఆపరేషన్ చేయించుకున్న ఆరెల్ల దేవేందర్‌ను పరామర్శించారు. మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య కుమారుడుకి ఇటీవలె వివాహం జరగగా శనివారం అతని ఇంటికి వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మళ్ళీ బీఆర్‌ఎస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని పార్టీని నమ్ముకుని పని చేస్తున్న వారు అధైర్య పడవద్దని, అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు బయపడ వద్దని పార్టీ కార్యకర్తలను



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం

### హాజరు కానున్న జిల్లా అధ్యక్షులు పైడాకుల

*మంగపేట మార్చి9, ప్రభాతవార్త*



మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యర్తల సమావేశం జరగనుందని దానికి ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి శనివారం పిలుపు నిచ్చారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఉదయం 11గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ రానున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికలు, స్థానిక సమస్యలపై, పార్టీ బలోపేతం అనేక విషయాలపై చర్చ జరుగుతుందని మండలంలోని జిల్లా, నియోజక వర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్‌లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి కోరారు.

# బిజేపీ యూత్ కమిటీ సమావేశం

### బిజేపీన అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

*మంగపేట మార్చి9, ప్రభాతవార్త*



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపీ గెలుపే లక్ష్య ంగా ప్రతీ ఒక్క బిజేపీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని, ములుగు జిల్లాలో బూత్ లెవల్లో పార్టీని బలోపేతం చేయాలని బిజేపీ మండల అధ్యక్షులు

పల్నాటి సతీష్ పిలుపు నిచ్చారు.

మంగపేట మండల కేంద్రంలో బిజేపీ మండల కార్యాలయంలో శనివారం మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం, సమీక్ష నిర్వహించారు. జిల్లా నాయకులు భరతపుర నరేష్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 46బూత్ కమిటీలకు 40బూత్ కమిటీలు వేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడం చాలా ముఖ్యమని దేశంలో మోఢీ నాయకత్వంలో మరో సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అదే విధంగా మార్చి 12న హైద్రాబాద్‌లో బూత్ కమిటీలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాల్గొంటారని ఆసమావేశం అందరూ విజయవంతం చేయాలన్నారు. ఈసమావేశానికి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండీ యాఖూబ్‌పాషా, జిల్లా కార్యదర్శి పోదెం రవిందర్, మండల మాజీ అధ్యక్షులు ఎర్రంగారి వీరణ్‌కుమార్, మండల ఉపాధ్యక్షులు చీకట్ల యాకస్వామి, రమేష్, ప్రధాన కార్యదర్శులు కొల్లి పూర్ణచందర్, ఇందిర ప్రతాప్ కార్యదర్శులు నిడదవోలు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# సొంత ఖర్చులతో జానలదిన్నె గ్రామస్థులు సిఇ కెమెరాల ఏర్పాటు

*నేరేడుచర్లటౌన్ మార్చి 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం జానల్‌దిన్న గ్రామస్థులు సొంత ఖర్చులతో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఆదర్శంగా నిలిచారు. జానల్‌దిన్న గ్రామస్థులు మానవత్వాన్ని చాటుకొని సొంత ఖర్చులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంపట్ల పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తక్కెళ్ల నాగార్జున మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వస్తే గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దవచ్చుని, నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుసుమ సోమిరెడ్డి, చాడ కృష్ణారెడ్డి, రాపోలు లక్ష్మినారాయణ, పోలె వెంకటేశ్వర్లు, సుందరయ్య పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

*నేరేడుచర్లటౌన్ మార్చి 9 ప్రభాతవార్త*

మహా శివరాత్రి సందర్భంగా నేరేడుచర్ల పట్టణం, మండలంలోని శివాలయాలల్లో శనివారం తెల్లవారుజామున శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద మంత్రాలతో సాంప్రదాయసిద్దంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని సోమప్ప దేవాలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, వేదపండితులు సాగి నరసింహామూర్తి, దుర్గాప్రసాద్‌శర్మ, ఇరువంటి శ్రీపాదశర్మ, ఇరువంటి నరేందర్‌శర్మ, నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో ఆలయపూజారి ఉగ్రదండి శివప్రసాదశర్మ, దిరి శించర్ల గ్రామంలోని శివాలయంలో శివపార్వతుల కళా ్యణోత్సవాన్ని మేళతాళాలతో, వేద మంత్రాలతో సాంప్రదాయబద్దంగా అత్యంత వైభవంగా నిర్వహించారు..

# ట్వీట్‌కు స్పందించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి..!

***మొదటి పేజి తరువాయి :***

భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ దండుశ్రీనివాస్ కుమార్తె దండు శ్రీజ గత నెల ఫిబ్రవరిలో నీట్ ఆన్‌లైన్ అప్లికేసన్ దరఖాస్తు చేయడానికి ప్రయత్నించగా సాంకేతిక కారణాలతో దరఖాస్తు చేసుకోలేక పోయింది. ఐతే ఆధార్‌కార్డు సెల్ నంబర్ అప్‌డేట్ కాకపోవడంతోపాటు నీట్ ఆన్‌లైన్ అప్లికేషన్‌కు ఆధార్ వన్‌టైం పాస్‌వర్డ్ తప్పనిసరి కావడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంది. కాగా, శ్రీజ గత నెల ఫిబ్రవరి 29లో మొదటిసారి, ఈనెల 5న రెండవసారి ఆధార్‌సెల్ అప్‌డేట్‌కోసం దరఖాస్తు చేసుకుంది. గత పదిరోజుల నుంచి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆధార్ సెల్ నెంబర్ అప్‌డేట్ కాకపోవడంతో ఆందోళన చెందింది. శనివారం నీట్ దరఖాస్తుకు చివరి రోజు కావడంతో శ్రీజ తండ్రి శ్రీనివాస్ తన చివరి ప్రయ త్నంగా సమస్యను వివరిస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ట్వీట్ చేశారు. దీంతో కిషన్‌రెడ్డి స్పందించి వివరాలను సేకరించడంతో పాటు సమస్యను పరిష్క రించాలని ఆధార్‌కేంద్ర కార్యా లయం యుఐ డీఏఐ కార్యాలయాన్ని కోరడంతో ఆధార్‌కార్డు సెల్ నంబర్ అప్‌డేట్ కావడంతోపాటు శ్రీజ ఆన్‌లైన్‌లో నీట్ అప్లయ్ చేసింది. ఈ సందర్భంగా శ్రీజ తండ్రి దండు శ్రీనివాస్ స్పందిస్తూ తనకుమార్తె ఒక సంవత్స రం విలువైన సమయాన్ని కాపాడిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సహక రించిన బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్స య్య, మీడియా రాష్ట్ర కన్వీనర్ కొమిరాజు సుమీరన్, సోషల్ మీడియా సెల్ బాధ్యులు ప్రపుల్, సాయికిరణ్‌లకు ధన్యవాదాలు తెలియచేశారు. సమస్యకు చివరి నిమిషంలో సోషల్‌మీడియా ద్వారా పరిష్కాం లభించినందుకు హర్షం వ్యక్తంచేశారు.





# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

**మాజీ ఎమ్మెల్యేతో పాటు తూర్పు కార్పొరేటర్లు**

**అధైర్యపడొద్దు.. పార్టీ అండగా ఉంటుంది**

*వరంగల్ (పోచమ్మ మైదాన్) ప్రభాతవార్త*

ఇటీవల వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కొంతమంది బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడం అలాగే వరంగల్ తూర్పులో అనూహ్యంగా మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా పార్టీ బలోపేతం, ముఖ్యంగా పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత అలాగే రానున్న లోక్‌సభ ఎన్నికలు, వీటిన్నింటిని దృష్టిలో పెట్టుకుని శనివారం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నేతృ త్వంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి హైదరా బాద్‌లోని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్‌ను వారి నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. అనంతరం కేటిఆర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల తర్వాత అనూహ్య పరిణామాల చోటు చేసుకుంటాయని, విబేధాలు పక్కన పెట్టి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, కొంతమంది పార్టీని వీడిపోయారని ఎవరూ అధైర్య పడవద్దని, పార్టీని వీడిన వారు వారి సొంత లబ్ది కోసమే కాంగ్రెస్‌లో చేరారు తప్ప ప్రజల కోసమో, అభివృద్ధి కోసమో కాదని అన్నారు. బిఆర్ఎస్ ప్రజా సంక్షేమం కోసం ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉటుందని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నరేందర్ కేటిఆర్‌తో తూర్పులో అనుసరించాల్సి న వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నరేందర్‌తో పాటు డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, గందె కల్పన నవీన్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, సిద్ధం రాజు, బోగి సువర్ణ సురేష్ తదితరులు ఉన్నారు.



# కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు....**

**-సుమారు రెండు కోట్లతో టేకుమట్ల నుండి నవాబుపేట తారు రోడ్డు నిర్మాణ శంకుస్థాపన**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

*టేకుమట్ల, మార్చి 09, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కుల మతాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గం డ్ర సత్యనారాయణరావు శనివారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో కబరస్థాన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణం, 108 వాహనం కోసం షెడ్డు నిర్మాణం సుమారు రెండు కోట్ల రూపాయలతో టేకుమట్ల నుండి వయ అంకుషాపూర్ సోమనపల్లి సుబ్బక్కపల్లి నవాబుపేట వరకు తారు రోడ్డు నిర్మాణానికి భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాగానే టేకుమట్ల వయా అంకు షాపూర్ సోమనపల్లి మొగుళ్ళపల్లి పరకాలకు మళ్లీ బస్సు సర్వీస్ పున రుద్ధరణ కొనసాగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో గడిచి రోజులలో నాలుగు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశామని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో గ్రామాలలోని మౌలిక సదుపాయాలైన అందర్గత సిసి రోడ్లకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, తాశీల్దార్ విజయలక్ష్మి ఎంపిడివో అనిత ఎంపివో సురేష్, ఉమ్మడి మండలాల మాజీ జెడ్పిటిసి ఒరం సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు నునేటి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య కత్తి సంపత్ లింగంపల్లి కిరణ్ రావు, కూర వెంకటరాజిరెడ్డి, నాంపల్లి వీరేశం ఎండి కమురుద్ధిన్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్ ఆరేపల్లి మాజీ సర్పంచ్ గజ్జి సుజాత రమేష్, వెలిశాల మాజీ సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు, దుబ్యాల మాజీ ఎంపిటిసి సభ్యులు పోలు దాసరి రాజేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట గట్టయ్య, వంగ నరేష్, కొయ్యల చిరంజీవి ఎల్లవేన రాజేందర్, దాసరి కుమారస్వామి ఆకినపల్లి హరీష్ మచ్చ ప్రభాకర్ జంగ మధుకర్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళలు విభిన్న రంగాల్లో రాణించాలి

***మొదటి పేజి తరువాయి :***




మహిళలు విభిన్న రంగాల్లో రాణించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. వరంగల్ ఎన్ఐటీలో ఎన్ఐటీ ఎన్.ఎఫ్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్స వాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు నేడు అనేక రంగాల్లో ఉన్నతంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థినీలు ఉన్నత లక్ష్యంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుది తదితరులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిట్ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ శ్రీనివాసచార్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోని మార్నేని దంపతులు

***మొదటి పేజి తరువాయి :***

ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆయన సతీమణి ఐనవోలు ఎంపీపీ మధుమతి శనివారం ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్సీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెండ్ మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో మార్నేని దంపతులతో పాటు పలువురు డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ గూటికి చేరారు. కాగా, మార్నేని రవీందర్‌రావు మాజీ మంత్రి దయాకర్‌రావు ప్రధాన అనుచరుడు కావడంతో ఉమ్మడి జిల్లాలో ఈ చేరిక హాట్‌టాపిక్ మారింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాగారాజు, యశ్వసినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆయన సతీమణి ఐనవోలు ఎంపీపీ మధుమతి శనివారం ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్సీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెండ్ మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో మార్నేని దంపతులతో పాటు పలువురు డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ గూటికి చేరారు. కాగా, మార్నేని రవీందర్‌రావు మాజీ మంత్రి దయాకర్‌రావు ప్రధాన అనుచరుడు కావడంతో ఉమ్మడి జిల్లాలో ఈ చేరిక హాట్‌టాపిక్ మారింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాగారాజు, యశ్వసినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన బాధితుడ్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

*సంగెం, మార్చి 08, ప్రభాతవార్త:-*

సంగెం మండల కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్.డి. పాషా వారి తండ్రి గత కొన్న ఏండ్ల నుండి షుగర్,బిపితో మరియు ఇతర అనా రోగ్యలతో బాధపడుతూ వృత్తి రిత్యా తీగరాజుపల్లి గ్రామంలో చికెన్ సెంటర్ నడుపు కుంటూ జీవనం గడుపుతున్నాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 4వ తారీకున అనూహ్యారీతిలో ఒక్కసారిగా స్వల్పంగా పక్షవాతం రావడంతో వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. ఇట్టి దానిపై సమాచారం తెలియడంతో పరికాల ఎమ్మెల్య నియో జకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చికిత్స పొందుతున్న బాధితుడు ఎం.డి. షామద్‌మియాను పరామర్శించి మనోదేర్యం కల్పించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లడి మెరుగైన వైద్యం అంధించాలని అయన డాక్టర్లకు సూచించారు. ఎమ్మేల్యే వెంట మండల కాంగ్రెస్ నాయ కులు మరియు తదితరలు ఉన్నారు.

